నవతెలంగాణ

సబితా ఇంద్రారెడ్డి జన్మదినోత్సవ ప్రత్యేక సంచిక

హైదరాబాద్ | శుక్రవారం | 05 మే, 2023 | 8 పేజీలు

ADVT FEATURE



అభివృద్ధిలో సబితమ్మకు సాటిరారెవ్వరు..

- రూ.1300 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి..
- మీర్‌పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి

నవతెలంగాణ-మీర్‌పేట్

'అభివృద్ధి పనుల్లో సబితా ఇంద్రారెడ్డికి సాటి ఎవ్వరు రారు.మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కోసం సిరిసిల్ల, సిద్దిపేట పోటీగా 1300 కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చిన ఘనత మంత్రి సబితా ఇంద్రారెడ్డికి దక్కుతుంది. మండల, జిల్లా పరిషత్, మున్సిపల్, సీడీపీ, డీఎంఎఫ్టీతో పాటు రెగులర్‌గా వచ్చే నిధులు కాకుండా.. కేవలం మంత్రి ప్రత్యేకంగా కృషితో తెచ్చిన ప్రత్యేక నిధులు మాత్రమే. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నయా పైసా ఇవ్వకున్నా ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మహేశ్వరం నియోజకవర్గాన్ని ఉహాలకందని విధంగా అభివద్ధి చేసిన ఘనత మంత్రి సబితా ఇంద్రారెడ్డిది. ప్రజల్లో తిరిగి సమస్యలు తెలుసుకుంటూ వెంటనే పరిష్కారం చేస్తున్నారు. నియోజక వర్గంలో విద్యాలయాల బాగు కోసమే రూ 80 కోట్లు, రూ.184 కోట్ల హెచ్ఎం డీఏ నిధులతో బడంగ్ పేట్, మీర్‌పేట్, జల్ పల్లి, తుక్కుగూడలలో రోడ్లు, సెంట్రల్ లైటింగ్, చెరువుల అభివృద్ధికి నిధులతో పనులు



జరుగుతున్నాయి. ఆర్ అండ్ బీ నుండి రూ 432 కోట్లు, రోడ్ల మరమ్మతులు, టీఎస్ఐఐసీ ద్వారా రూ.14 కోట్ల 66 లక్షలు, హెచ్ఎండబ్ల్యూఎస్ నుంచి ప్రతీ ఇంటికి నల్లాల ద్వారా నీరు అందించే కార్యక్రమంలో భాగంగా రూ 331 కోట్ల పైచిలుకు నిధులతో పనులు జరుగుతున్నాయి. టీయూఎఫ్ఐడీసీ ద్వారా రూ.13 కోట్ల 86 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మహేశ్వరం ఆస్పత్రి అప్ గ్రేడ్ కోసం రూ. 5 కోట్లుతో పనులు కొసాగుతున్నాయి. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ. 165 కోట్లతో అభివద్ధి పనులు. ఎస్ ఎన్డిపి ద్వారా రూ.92 కోట్ల నిధులతో నాళాలు, ట్రంక్ లైన్ల నిర్మాణాల పనులు, వానొస్తే వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం పనులు పూర్తికావస్తున్నాయి. కేవ లం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివద్ధి ప్రథమ కర్తవ్యంగా పని చేస్తున్న నాయకురాలు సబితా ఇం ద్రారెడ్డి. అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజలు అనే తేడా లేకుండా సమస్యను తన దష్టికి తీసుకెళ్తే చాలు సమస్య పరిష్కారం చేస్తుంది మంత్రి సబితా ఇంద్రారెడ్డి. అలాంటి సబితమ్మకు ఎల్లప్పుడూ అండగా తోడుగా ఉంటూ అభివృద్ధిని చేసుకుందాం.. సబితమ్మతోనే అభివృద్ధి.. ఆనందం..'

- మీర్‌పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి

మీర్‌పేట్ అభివృద్ధి ప్రదాత మంత్రి సబితా ఇంద్రారెడ్డి



- కార్పొరేటర్ సిద్దాల పద్మ అంజయ్య

నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధి ప్రదాత విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ కార్పొరేటర్ సిద్దాల పద్మ అంజయ్య అన్నారు. నవతెలంగాణతో పద్మ అంజయ్య మాట్లాడుతూ మీర్ పేట్ కార్పొరేషన్ అన్ని రంగాల్లో ఎంతో అభివద్ధి చెందిందన్నారు. మూడు చెరువుల సుందరికరణతో మీర్‌పేట్ కార్పొరేషన్ రూపురేఖలే మారిపోయాయని, మంత్రి సబిత ఇంద్రారెడ్డి చొరవతోనే అభివద్ధి జరిగిందన్నారు. ఎవరు ఎన్ని మాట్లాడిశ్రీవ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అన్నారు. చేసిన అభివద్ధి వల్లనే సబితమ్మ భారీ మెజార్టీతో గెలుస్తుందన్నారు. నియోజక వర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో పాటు ప్రజా సమస్యలను తెలుసుకొని ఎప్పకటికప్పుడు పరిష్కారం చేస్తుందని తెలిపారు. అభివద్ధి చేయాలనే పట్టుదల ఉంటే అది ఏ విధంగా చేసి చూపాలో మంత్రి సబితమ్మను చూసి నేర్చుకోవాలని చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మహేశ్వరం నియోజక వర్గంలో సబితమ్మదే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. సబిత ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

మంత్రి సబితా ఇంద్రారెడ్డి కృషితో ఫార్మాసిటీ రాక

- బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీతారెడ్డి

నవతెలంగాణ-చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీతా రెడ్డి అన్నారు. ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిం దన్నారు. ఫార్మాసిటీ రాకతో నియోజకవర్గ రూపురేఖలే మారి పోయాయని తెలిపారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవతోనే అది జరిగిందన్నారు. ఎవరు ఎన్ని మాట్లాడిరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అన్నారు. చేసిన అభివద్ధి వల్లనే సబితమ్మ భారీ మెజార్టీతో గెలుపొం దుతారని చెప్పారు. నియోజకవర్గంలో ప్రతినిత్యం ప్రతి కార్యకర్తకూ అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వారికి చేరేందుకు మంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అభివద్ధి చేయాలనే పట్టుదల ఉంటే అది ఏ విధంగా చేసి చూపాలో మంత్రి సబితమ్మ చేసి చూపినట్టు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



తెలంగాణలో హ్యాట్రిక్ కొట్టడం ఖాయం..

- బీఆర్ఎస్ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి జేటావత్ శ్రీనివాస్ నాయక్

నవతెలంగాణ-మీర్‌పేట్

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని బీఆర్ఎస్ మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రధాన కార్యదర్శి జేటావత్ శ్రీనివాస్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. నవతెలంగాణతో వారు మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం, మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలో సమస్యలు ఎక్కడ ఉన్నా వెంటనే విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తున్నాం అన్నారు. కోట్లాది రూపాయల నిధులతో ఎంతో అభివృద్ధి చేసి ప్రజలకు అందు బాటులో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఉంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్లు, సీఎం రిలీఫ్ ఫండ్, దళిత బంధు, రైతు బంధు లాంటి పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగప డుతున్నాయని, ఈ పథకాలే ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని ఆచరిస్తున్నాయన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు నడుస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలలో అమలు చేయడానికి ప్రణాళికలు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మంచి పరిపాలన అందిస్తుందని చెప్పడానికి ప్రత్యేక నిదర్శనం ఇదేనన్నారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. నూతన సచివాలయ ఏర్పాటుతో అభివృద్ధి ఇంకా పరుగులు పెడుతుందన్నారు. మంత్రి సబితా ఇంద్రా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



సబితా ఇంద్రారెడ్డితోనే అభివృద్ధి సాధ్యం

- బీఆర్ఎస్ మీర్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి

నవతెలంగాణ-మీర్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం అభివద్ధి చెందాలంటే ఆది సబితా ఇంద్రారెడ్డితోనే సాధ్యమని బీఆర్ఎస్ మీర్‌పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి అన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి పుట్టినరోజు సందర్భంగా నవతెలంగాణతో వారు ప్రత్యేకంగా మాట్లాడారు. గతంలో ఎన్నడూ చూడని అభివద్ధినీ ప్రస్తుతం చూస్తున్నామన్నారు. మంత్రి సబితా ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందన్నారు. ఒకవైపు మౌలిక వసతులు, అభివృద్ధితో పాటు ఉపాధి కల్పనే ధ్యేయంగా నియోజకవర్గంలో పెద్ద పెద్ద కంపెనీలు ఏర్పాటు చేస్తుండడంతో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. సబిత ఇంద్రారెడ్డి ముందుచూపు, దూర దృష్టితో నియోజకవర్గంలో కొత్తగా జూనియర్, డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ ఏర్పాటు చేశారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు పేద ప్రజలందరికీ చేరి వారు ఎంతో సంతోషంగా ఉంటున్నారని తెలిపారు. దళిత బంధులాంటి పథకం ప్రపంచంలో ఎక్కడా లేదని, దళితులు వ్యాపారవేత్తలుగా మారి మరో పదిమందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లో మూడు చెరువులను సుందరీకరణ చేస్తుండటంతో చెరువులు పర్యాటక ప్రదేశాలు మారుతున్నాయని చెప్పారు. ఎన్నడూ లేని విధంగా మీర్‌పేట్, బడంగ్ పేట్‌లలో రోడ్ల విస్తరణతో రూపురేఖలే మరిపోయాయని అది సబితమ్మ వల్లనే సాధ్యం అయ్యిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా నిర్మించారని తెలిపారు. కాళేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలు ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలోని అమలవుతున్నాయన్నారు. నిరంతరం ప్రజల కోసం ఆలోచించే సబితమ్మకు అండగా ఉండాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సబితా ఇంద్రారెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



జనవిజ్ఞాన వేదిక

వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంలో భరతనాట్యంలో శిక్షణ



నవతెలంగాణ-కాప్రా

జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం లో 9వ రోజు ప్రముఖ నాట్యకారిణి రాజ్యలక్ష్మి వారి శిష్య బృందంతో కలిసి భరతనాట్యంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నాట్యం అనేది ప్రతీ వ్యక్తికి అవసరమని, నాట్యం ఏకాగ్రతను పెంచుతుందని, మన శరీరానికి మంచి వ్యాయామంగా పనిచేస్తుందని అన్నారు. ఈ భరతనాట్యం అతి ప్రాచీనమైన నాట్యమని ఈ నాట్యాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో నేర్చుకోవాలని సూచించారు. భరతనాట్యాన్ని కూడా వృత్తిగా స్వీకరించి జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్ళగలమని వారన్నారు. ఈ క్యాంపులో 6 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలు రావడం వాళ్ళు ఈ క్యాంపులో అనేక విషయాలు తెలుసుకొని, చాలా సంతోషించడం తనకు చాలా ఆనందాన్నిచ్చిందని వారన్నారు. ఈ సందర్భంగా కాప్రా మండల ప్రధాన కార్యదర్శి సీహెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపు ఏప్రిల్ 26తో మొదలైందని మే 5 తో ముగుస్తుందని తెలిపారు. ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు, స్థానిక రాజకీయ నాయకులను ఆహ్వానిస్తు న్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా మండల ఉపాధ్యక్షులు జెన్నీ, శివ శంకర్ రెడ్డి, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సబితా ఇంద్రారెడ్డి జన్మదినోత్సవ ప్రత్యేక సంచిక
హైదరాబాద్ | శుక్రవారం | 05 మే, 2023 | 8 పేజీలు



మనసున్న మహారాణి సబితమ్మ...
మహిళాలోకానికి ఆమె ఓ స్ఫూర్తి



- బాధ్యతలు చేపట్టిన శాఖలకే వన్నె తెచ్చిన మంత్రి
- రాజకీయాల్లో తనదైన ముద్ర
- ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ప్రజా నాయకురాలు

(రాందాస్ డీ)

ఓ గృహిణిగా ఇంటి బాధ్యతలు నిర్వర్తించడం తప్ప మరో లోకం తెలియని మహిళ.. రాజకీయాల గురించి పెద్దగ తెలియని సమయంలో అనుహ్యంగా రాజకీయ రంగంలో అడుగిడి.. రాజకీయం అనే చదరంగంలో ఎన్నో అవాంతరాలు, విమర్శలను, ఒత్తిళ్లలను అధిరోహించి.. పురుషాధిక్య సమాజంలో మహిళలు రాణించలేరన్న భ్రమలను తూర్పారపట్టి... దేశంలో మొట్ట మొదటి సారిగా పురుషుల కంటే మేమేం తక్కువ కాదంటూ మహిళ హోంశాఖ మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి మంత్రి వర్గంలో ఉన్నతమైన శాఖలకు బాధ్యతలు నిర్వర్తించి మహిళ లోకానికే వన్నె తెచ్చారు.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సైతం మొదటి మహిళ మంత్రిగా తానే బాధ్యతలు స్వీకరించి చరిత్రను సృష్టించిన ఆమె జీవితం సాటి మహిళాలకు ఓ స్ఫూర్తిదాయకం.. ఆమే చేవెళ్ల చెల్లెమ్మ.. మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ఆమె 59వ జన్మదిన సంబర్భంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం...

20 ఏండ్ల రాజకీయ ప్రస్థానంలో..

నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ప్రస్తుతం మహేశ్వరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఓ రైతు బిడ్డగా చిన్న నాటి నుంచి రాజకీయాలపై పెద్దగా అవగాహన లేదు..

... 4వ పేజీలో





మనసున్న మహారాణి సబితమ్మ



(3వ పేజీ తరువాయి)

మెట్టనింటిలో తన భర్త పటోళ్ల ఇంద్రారెడ్డి రాజకీయ రంగంలో రాణిస్తున్నప్పటికీ.. రాజకీయలు ఏమీ తనకు పట్టనట్టు వ్యవహారిస్తూ... ఇంటి బాధ్యతలకే పరిమితమైన సబితా.. తన భర్త మరణనంతరం 2000 సంవత్సరంలో అనుహ్యంగా రాజకీయ రంగంలో అడుగుపెట్టారు. అనంతరం వెనక్కి తిరిగి చూడకుండా రాజకీయ రంగంలో మడుమ తిప్పని మహారాణిల రాణించారు సబితా ఇంద్రారెడ్డి. 2000 సంవత్సరంలో జరిగిన ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి మొదటిసారిగా చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించి అసెంబ్లీలో అడుగు పెట్టారు. అనంతరం 2004లో జరిగిన ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత చేవెళ్ల నియోజవర్గం రిజర్వేషన్ ఎస్సీకి రిజర్వ్ కావడంతో 2009లో ఆమె మహేశ్వరం స్థానం నుంచి పోటీ చేసి మూడోసారి విజయం సాధించారు. అయితే 2004లో ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో గనుల శాఖ మంత్రిగా బాద్యతలు నిర్వహించారు. అనంతరం 2009 మరోసారి గెలిచిన ఆమె దేశంలోనే మొదటి మహిళ హెూం మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తదనంతరం 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఒక ఒక్కరికే టిక్కెట్ అని నిబంధన పెట్టడంతో ఆమె కొడుకు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుండి పోటి చేయడంతో సబితా ఇంద్రారెడ్డి 2014 సంవత్సరం పోటీ చేయలేదు. అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 2018 సాధారణ ఎన్నికల్లో తిరిగి ఆమె మహేశ్వరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి గెలుపోందారు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరి ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్గంలో తొలి మహిళ మంత్రిగా బాధ్యతలు చేప్పట్టడం విశేషం..

ఓ రైతు బిడ్డగా...

భూమినే నమ్ముకుని.. ఆరుగాల కష్టపడుతూ దేశానికి అన్న పెట్టే రైతన్న ముఖంలో ఆనందం చూడడమే తమ అంతిమ లక్ష్యంగా.. ప్రతిపక్షంలో ఉన్న ...పాలకవర్గంలో ఉన్న ఓ రైతు బిడ్డగా రైతుల సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తూ రైతు పక్షపాతిగా నిల్చింది సబితమ్మ. ఉమ్మడి రంగారెడ్డి బీడు భూముల్లో నీళ్ల పారించి పచ్చటి పంట పొలాలతో జిల్లా మొత్తం సస్యశ్యామలం కావాలన్నదే తమ ప్రధాన లక్ష్యంగా పదే పదే ఆమె చెబుతుంటారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వీలైనంత త్వరగా పూర్తిచేసి జిల్లా వాసుల కలను నెరవేర్చేందుకు అహర్నిశలు శ్రమిస్తూ.. అలుపెరగని పోరాటం చేస్తున్నారు... పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో ప్రభుత్వంతో పలు మార్లు కోట్ల రూపాయల విడుదల చేయించడంలో విజయం సాధించారు. ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టు కాళేశ్వరం నిర్మాణాలన్నీ మూడేండ్ల వ్యవధిలోనే పూర్తిచేసి ఆ ప్రాంత రైతుల కండ్లలో ఆనందాన్ని నింపిన విధంగా .. అదే తరహాలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి ఉమ్మడి రంగారెడ్డి రైతుల బీడు భూములకు సాగు నీరందించి రైతుల కండ్లలో ఆనందం చూడాలన్న లక్ష్యాన్ని ప్రతీ సారి ప్రభుత్వం ముందుకు తీసుకుపోయి.. ప్రాజెక్టు పనులు ముందుకు సాగేందుకు కషి చేస్తూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రైతులకు భరోసానిస్తున్నారు.



దివంగత ఉమడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రి వర్గంలో హెూం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆమె మహిళల రక్షణ కోసం అనేక విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకు వచ్చి మహిళా లోకానికి భరోసా కల్పించారు. వివిధ రంగాల్లో అణచివేతకు గురవుతున్న మహిళలను చూసి సాటి మహిళగా చలించి .. మహిళల రక్షణ చట్టాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి.. చట్టాల అమలు కోసం ఎంతో కషిచేశారు.. అలాగే ప్రస్తుతం సీఎం కేసీఆర్ మంత్రి వర్గంలో విద్యాశాఖ మంత్రి మహిళల విద్యావకాశాలను మెరుగు పర్చడంలో ప్రత్యేక శ్రద్ధ చూపారు. బాలికల గురుకుల విద్యాలయాల నిర్వహణ.. విద్యాలయాల్లో మౌలిక వసతులు, నాణ్యమైన విద్యా, ఉన్నత విద్యావకాశాల కల్పనలో మెరుగైన ఫలితాలను సాధించడంలో కషి చేశారు.

డిజిటల్ విద్యా విధానంలో సక్సెస్...

కరోనా మహమ్మారితో విద్యారంగం అంధకార్యణంలో కూరుకపోవడంతో.. విద్యార్థుల భవిష్యత్ దష్ట్యా అకడమిక్ ఇయర్ నష్టపోవద్దన్న ఉద్దేశంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులకు పాఠాలు బోధించడాన్ని అమలుచేయడంలో విద్యాశాఖ మంత్రిగా సబితా విజయం సాధించించారు.. ప్రతీ పేద విద్యార్థికి డిజిటల్ క్లాసులు, వినడానికి వీలుగా యాదగిరి దూరదర్శన్, టీ శాట్‌లో శాటిలైన్ చానల్స్ ద్వార పాఠాలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్‌కు మార్గం చూపారు.

ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి..

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో, పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగు పర్చడంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు. బడుల్లో మరుగుదొడ్ల, మూత్రశాలల నిర్వహణకు నిధుల లేమీతో కొంత అలస్యమవుతున్నప్పటికీ... ఈ సమస్య పరిష్కారానికి ప్రముఖ కంపెనీలు, సంస్థలను సంప్రదించి వాటి సహకారం, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద నిధులను పాఠశాలల కోసం ఖర్చుచేసేలా వారిని ఒప్పించే ప్రయత్నం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి సర్పంచ్‌లు కూడా దష్టిసారించాల్సిన అవసరముందని వారికి అవగాహన కల్పించారు. రియల్టర్లు, బిల్డర్లు కొందరు పాఠశాలలను దత్తత తీసుకుని ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. సమాజానికి ఎంతో కొంత చేయాలన్న దక్పథం ప్రతిఒక్కరిలో కల్పించడంలో విజయం సాధించారు.

పైన బుగ్గ కారు.. లోన ఏసీ పెట్టుకొని రయ్‌మని వెళ్తుంటారు కొందరు. రోడ్డుపై ఉన్నవారిని అలాంటి వారు పట్టించుకోవడం చాలా అరుదు. అయితే అలాంటి సందర్భాల్లో మంత్రి సబితా తమ మనసును చాటుకుంటారు. అలా చేవెళ్ల చెల్లమ్మ తన కండ్ల ముందు ఆపదలో ఉన్నవారి ఆదుకుని ఆదరస్తారు. రోడ్డు యాక్సిడెంట్‌లో ఎవరికి ఏ ప్రమాదం జరిగినా.. ఫోన్ వచ్చిందంటే ఏ రాత్రయినా స్పందించి ఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తారు. వారికి ధైర్యం చెప్పి ఎన్నో కుటుంబాలకు చేయుతనిచ్చి మానవత్వం చాటుకున్న మహా నాయకురాలు.. మనసున్న మహారాణి చేవెళ్ల చెల్లమ్మ. ఆపదలో ఉన్న వారికి అండగా నిల్చి హక్కున చేర్చుకునే సహన గుణం సబితమ్మది.. నిరంతరం ప్రజల్లో ఉంటూ తమ సమస్యలు సబితమ్మతోనే పరిష్కాంమవుతాయన్న ఆపారమైన నమ్మకాన్ని వారిలో కల్పించి.. పేద ప్రజల గుండెల్లో కొలువై పది కాలాల పాటు పదిలంగా గుడుకట్టుకున్న నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి.

ఆపదలో ఉన్నవారికి ఆదుకునే మనసున్న నాయకురాలు..

శత్రువు అయినా ఆపదలో ఉన్నప్పుడు సహాయం కోసం వస్తే శత్రువు అని చూడకుండా సహాయం చేసే గొప్ప మనసున్న మహా నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి. ఇటీవల రోడ్డు పక్కన ఎండలో అచేతనంగా పడి ఉన్న ఓ మహిళను చూసిన ఆమె చలించిపోయారు. కారు రోడ్డు పక్కన ఆపి ఆమె పరామర్శించి సహాయం అందించారు. తాను రోడ్డుపై వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో ఎవరో గాయపడితే తన వాహనంలో ఆస్పత్రికి తరలించారు. ఒక మహిళా అయి ఉండి నియోజకవర్గ ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉంటారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా అందరితో కలిసి సాగుతున్నారు. పేరు పెట్టి పిలిచి ఎలా ఉన్నారంటూ వాకబు చేయడంతో ప్రజలు, నాయకులు ఆమెను ప్రజల మనిషి అని, ఇంట్లో ఒకరిగా అనుకుం టారు.. అందుకే ఆమె ప్రజల మనిషి.. ప్రజల నాయకురాలిగా ఆమెను చిరకాలం గుర్తుం చుకుంటున్నారు.. గడిచిన నాలుగేండ్ల కాలంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం దాదా పు రూ 1300కోట్ల నిధులు తీసుకువచ్చిన సబితా ఇంద్రారెడ్డి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రజల అభివృద్ధే తనకు ముఖ్యం అంటూ ముందుకెళ్తున్న సబితా ఇంద్రారెడ్డి ప్రజా సేవలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని 'నవతెలంగాణ' కోరుకుంటోంది.

మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృశ్యమాలిక..























ఈఎన్‌టీ హాస్పిటల్‌లో రోగులకు నాణ్యమైన భోజనం

- హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కోఠి ఈఎన్‌టీ (చెవి, ముక్కు, గొంతు) ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు అందించే ఆహారం నాణ్యతను గణనీయంగా పెంచీ, సమతుల్యత గల ఆహారం అందిస్తున్నామని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్



తెలిపారు. గురువారం హాస్పిటల్‌లో రోగులకు అందించే ఆహారాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోగులకు అందించే ఆహారం పరిశుభ్రత రుచితో ఉన్న ఆహారం, పండ్లు, గుడ్లు, ఆహారం అందిస్తున్నామన్నారు. ఆహార విషయంలో ఎలాంటి రాజీ పడమని చెప్పారు. ఎవరైనా ఆహార నాణ్యత విషయంపై రోగులు తనకు ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆశా వర్కర్లకు బహుమతులు పంపిణీ

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మేడే వారోత్సవాల సందర్భంగా గురువారం ఆషా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) గోషామహల్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో కోఠిలోని ఆర్‌ఎఫ్ ఎంపీటీసీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీఐటీయూ కన్వీనర్ కే.జంగయ్య జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే అమరవీరుల పోరాట స్ఫూర్తితో కనీస వేతనాలు సాధించుకునేందుకు ఆశాలు పోరాటాలు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు



లేబర్ కోడ్ల వల్ల ఉన్న కొద్దిపాటి హక్కులు పోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని రద్దు చేసే వరకు పోరాడాల్సి ఉన్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలైన వారికి ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ పద్మజ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పి.నాగేశ్వర్, ఆశా వర్కర్లు సువర్ణ, రజిని లక్ష్మి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మెదడుకు పదును పెట్టే చదరంగం

నవతెలంగాణ-బంజారాహిల్స్

చెస్ ఆడటం ద్వారా చిన్నారులు, విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరిగి మెదడు చురుకుగా పని చేస్తుందని ఏకాగ్ర చెస్ అకాడమీ సీఈఓ, కోచ్ సందీప్ నాయుడు అన్నారు. గురువారం జూబ్లిహిల్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏకాగ్ర చెస్ అకాడమీలో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. సమ్మర్ అయిపోయే వరకూ ఈ క్యాంపు కొనసాగుతుందని తెలిపారు. నిష్ణాతులైన కోచుల్‌తో కోచింగ్‌తోపాటు మోటివేషన్‌ను కలిగించి వారిలో ఉన్న ప్రతిభను వెలికితీస్తామన్నారు. ఏకాగ్ర చెస్ అకాడమీ ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అకామమీ విద్యార్థులు పథకాలు, అవార్డులు, రివార్డులు పొందారని చెప్పారు. సమ్మర్ క్యాంప్ వివరాలకు నెం-7981358105, 8768488888 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.



ఘనంగా 'దర్శక రత్న' దాసరి 77వ జయంతి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలుగు సినీ చరిత్రలో అత్యధిక చిత్రాలకు దర్శకత్వం వహించి 'దర్శక రత్న'గా వినుతికెక్కిన దాసరి నారాయణరావు ఎంతో మంది దర్శకుల్లో స్ఫూర్తి అని భారత జాతీయ లోక్ దళ్ పార్టీ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వర్ రావు అన్నారు. దాసరి 77వ జయంతిని గురువారం హిమాయత్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లూరి మాట్లాడుతూ వంద రోజుల్లో వంద లఘు చిత్రాలను నిర్మించి దాసరి చేతుల మీదుగా సింగపూర్ యూనివర్సిటీ పట్టాను అందుకోవడం చిరస్మరణీయమన్నారు. సామాన్యుల జీవన స్థితిగతులను చిత్రాలుగా మలచిన గొప్ప దర్శకులు దాసరి అని కొనియాడారు.

క్రీడాకారులకు అండగా ఉంటా : కార్పొరేటర్



నవతెలంగాణ-అంబర్‌పేట

క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ బి.పద్మా వెంకటరెడ్డి అన్నారు. గురువారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని సీఈ కాలనీ సెటిల్ కోర్టు గ్రౌండ్‌లో సెటిల్ ఆడే క్రీడా క్రీడాకారులకు క్రీడా వస్తువులైన సెటిల్ బ్యాట్లు, సెటిల్ కాక్స్ నెట్టును కార్పొరేటర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం బిజీగా ఉండే వారు కొంత సమయం క్రీడలకు ఇవ్వడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ మాజీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, కరణ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చుక్క జగన్, ప్రధాన కార్యదర్శి కోడూరు సురేష్, నాయకులు మిరియాల శ్రీనివాస్, రమేష్ ముదిరాజ్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాసిటీ రాకతో మారిపోతున్న నియోజకవర్గం రూపురేఖలు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, షాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నెంటూరి రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ-చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గంలో ఫార్మాసిటీ ఏర్పాటుతో నియోజకవర్గం అభివద్ధికి చిరునామాగా మారిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, షాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నెంటూరి రవీందర్ రెడ్డి అన్నారు. ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. గతంలో ఎన్నడూ చూడని అభివద్ధిని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందన్నారు. ఒకవైపు మౌలిక వసతులు, అభివద్ధితో పాటు ఉపాధి కల్పనే ధ్యేయంగా నియోజకవర్గంలో పెద్ద పెద్ద కంపెనీలను ఏర్పాటు చేస్తుండటంతో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. సబిత ఇంద్రారెడ్డి ముందుచూపు, దూర దష్టితో నియోజకవర్గం కంపెనీలకు అడ్డగా మారిందన్నారు. గ్రామాలు, మండలాల అభివద్ధితో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభించి ఆత్మగౌరవంగా, సొంత కాళ్లపై నిలబడతారన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు పేద ప్రజలందరికీ చేరి వారు ఎంతో సంతోషంగా ఉంటున్నారని తెలిపారు. దళిత బంధులాంటి పథకం ప్రపంచంలో ఎక్కడా లేదనీ, దళితులు వ్యాపారవేత్తలుగా మారి మరో పదిమందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా నిర్మించినట్టు తెలిపారు. కాళేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలు ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలోనే అమలవుతున్నాయన్నారు.

మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవతో నియోజకవర్గం అభివృద్ధి

- కార్పొరేటర్ ముద్ద పవన్ కుమార్



నవతెలంగాణ-మీర్‌పేట్

'నిరంతరం ప్రజల కోసమే పని చేస్తూ, ప్రజల అభివద్ధే తన అభివద్ధి అంటూ పని చేస్తున్న సబితా ఇంద్రారెడ్డితోనే ఇంత అభివద్ధి పనులు జరుగుతున్నాయి అని కార్పొరేటర్ ముద్ద పవన్ కుమార్ అన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. కేవలం మున్సిపల్ నిధులే కాకుండా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, ఎల్ఆర్ఎస్, ఎస్ఎన్డీపీ తదితర రూ.1300 కోట్ల నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తున్నట్టు తెలిపారు. నిరంతరం ప్రజల అవసరాలను తీర్చుతూ అభివద్ధి పైనే దష్టి పెట్టాలని అధికారులు, ప్రజాప్రతినిధులను ఆదేశించటం వల్లనే ఇంత అభివద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. ఈ క్రెడిట్ అంతా మంత్రి సబితా ఇంద్రారెడ్డికే దక్కుతుందన్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల అవసరాలు, సమస్యలను పరిష్కరిస్తూ అభివద్ధి పథంలో నియోజకవర్గాన్ని నడిపిస్తున్న నాయకురాలు సబితమ్మ అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.కోట్ల నిధులు తీసుకొచ్చి అభివద్ధి అంటే సబితమ్మ.. సబితమ్మ అంటే అభివద్ధి అన్నట్టు పని చేస్తున్నారని చెప్పారు. అందుకే ప్రజల మద్దతు సబితా ఇంద్రారెడ్డికి ఉండడానికి నిదర్శనం. నియోజకవర్గం అభివద్ధి కేవలం సబితా ఇంద్రారెడ్డితో సాధ్యమన్నారు. 24 గంటలు ప్రజల కోసమే.. ప్రజల అభివద్ధి కోసమే పని చేస్తున్న సబితా ఇంద్రారెడ్డితోనే ప్రతి ఒక్కరూ ఉండాలని కోరారు.

మహేశ్వరంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

- ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు
- సంక్షేమ పథకాలతో నిరుపేదలకు ఎంతో ఉపయోగం
- 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు గొప్ప విషయం
- 45వ డివిజన్ కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్



నవతెలంగాణ-మీర్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ కార్పొరేటర్ అక్కి మాధవి అన్నారు. నవతెలంగాణతో మాట్లాడారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్నా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దష్టికి తీసుకువెళ్లి పరిష్కరించినట్టు చెప్పారు. రూ.కోట్ల నిధులతో డివిజన్‌ను ఎంతో అభివద్ధి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేశాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు ఇంటింటికీ అందుతున్నాయని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్లు, సీఎం రిలీఫ్ ఫండ్ లాంటి పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ పథకాలనే ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని ఆచరిస్తున్నాయని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం నూతన సచివాలయ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టడం గొప్ప విషయం అన్నారు. రాష్ట్రంలో అభివద్ధి ఇంకా పరుగులు పెడుతుందన్నారు. మంత్రి సబితా ఇంద్రా రెడ్డి చేసిన అభివద్ధి పనులకు ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మహేశ్వరంలో బిఅర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

- బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్



నవతెలంగాణ-చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అన్నారు. ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. ఆర్కేపురం డివిజన్‌లో ఏ సమస్య ఉన్నా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తున్నట్టు తెలిపారు. రూ.కోట్ల నిధులతో డివిజన్‌ను ఎంతో అభివద్ధి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేసినట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు ఇంటింటికీ అందుతున్నాయని తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్టు, సీఎం రిలీఫ్ ఫండ్ లాంటి పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతున్నాయనీ, ఈ పథకాలే ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని ఆచరిస్తున్నాయని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. నూతన సచివాలయం ఏర్పాటుతో అభివద్ధి ఇంకా పరుగులు పెడుతుందన్నారు. మంత్రి సబితా ఇంద్రా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

- ఆమ్ ఆద్మీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్/అడిక్‌మెట్


మహిళా రెజ్లర్లులపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ ఎంపీ, డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం వెంటనే అరెస్టు చేయాలని ఆమ్ ఆద్మీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బుధవారం అర్ధరాత్రి భారీ వర్షంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న రెజ్లర్లులకు సంఘీభావం తెలిపి మడత మంచాలను అందజేస్తున్న ఆమ్ ఆద్మీ ఎమ్మెల్యే సోమనాథ్ భారతిని అడ్డుకుని అరెస్ట్ చేయడం దుర్మార్గం అనీ, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మైనర్‌తో సహా ఏడుగురు రెజ్లర్లుపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ విషయంలో బీజేపీ నాయకత్వం, ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. తమకు న్యాయం చేయాలని ఒలంపిక్స్‌లో పతకాలు సాధించిన రెజ్లర్లు ప్రధాని మోడీని కన్నీళ్లు, బాధతో వేడుకున్నా న్యాయం చేయలేదనీ, దీంతో 100వ మన్ కి బాత్ కార్యక్రమంలో మహిళలకు రక్షణ కల్పిస్తామనీ, మహిళా సాధికారతకు కృషి చేస్తామని ప్రధాని మోడీ చెప్పిన మాటలు బూటకమని తేలిపోయిందన్నారు. ముఠాలను నడిపించడం, హత్య లు, లైంగిక దాడులు, దోపిడీలు చేస్తున్న బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులను రక్షించడం కోసమే మోడీ తన పాలన కొనసాగిస్తున్నారనీ, ప్రజా రక్షణ కోసం కాదన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదీ నంలో ఉన్న ఢిల్లీ పోలీస్‌శాఖ బీజేపీకి తొత్తులుగా మారి తీవ్రమైన నేరాలు చేసిన బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్ట్ చేయకుండా కేవలం ఎఫ్ఐఆర్ నమోదు చేసి చేతులు దులు పుకుందన్నారు. రెజ్లర్లు లైంగిక వేధింపుల ఆరోపణలపై బాక్సర్ మేరీకోమ్ ఆధ్వర్యంలో జరిగిన విచారణ ప్యానెల్ నివేదికను కేంద్రంలో ని బీజేపీ ప్రభుత్వం ఎందుకు తొక్కిపెట్టిందని ప్రశ్నిస్తూ, తక్షణమే నివేదికను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఏ క్రిమినల్ కేసు లోనైనా సాధారణ పౌరులు ఉంటే పోలీసులు వెంటనే అరెస్ట్ చేస్తారనీ, పోస్కో కేసులో ఎఫ్ఐఆర్ నమోదైన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్ట్ చేయడంలో జాప్యం వహిస్తున్నారనీ, సాధారణ పౌరులకు ఒక న్యాయం, బీజేపీ రాజకీయ నాయకులకు ఒక న్యాయమా అని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ పోలీసులకు ఇచ్చిన విచక్షణాధికారాన్ని దుర్వినియోగం చేస్తే ఉరుకునేది లేదనీ, వెంటనే బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ను అరెస్ట్ చేసి జైలుకు పంపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సింగ్‌ను అన్ని పదవుల నుంచి తొల గించాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం కొన్ని రోజులుగా పోరాడుతున్న భారత స్టార్ రెజ్లర్లులకు ఆమ్ ఆద్మీ అండగా ఉంటుందని దిడ్డి సుధాకర్ పేర్కొన్నారు.



ఆశయ మూర్తి.. ఆచరణలో అందరికీ స్ఫూర్తి..

- సామాజిక సేవ, పార్టీ బలోపేతానికి కృషి
- సబితమ్మ అడుగుజాడల్లో నడుస్తూ..
- బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ

రాజు శ్రీకాకోళ్ల



'వారసత్వ రాజకీయాలు పరిపాటిగా మారిన రోజులు. గాడ్ ఫాదర్ లేనిదే ఈ రంగంలో ముందుకెళ్లడం చాలా కష్టం. అలాంటిది కేసీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకుని, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీని పటిష్ట పరుస్తూ, వివాదరహితుడుగా మంచి పేరు తెచ్చుకున్నారు బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి "మురుకుంట్ల అరవింద్ శర్మ". నేడు మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు.

నవతెలంగాణ : ఈ నాలుగున్నరేండ్లలో ఆర్కే పురంలో జరిగిన అభివద్ధి ఏమిటి?

అరవింద శర్మ : గతంలో ఎన్నడూ లేని విధంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవతో
ఈ నాలుగేండ్లలో ఆర్కేపురం ఎంతో అభివద్ధి చెందింది. ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజలకు ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కారమయ్యే విధంగా మంత్రి కషి చేస్తున్నారు.

నవతెలంగాణ : డివిజన్‌లో ఏఏ అభివద్ధి కార్యక్రమాలు జరిగాయి?

అరవింద శర్మ : దాదాపు రూ.100 కోట్లకు పైగా నిధులతో మౌలిక వసతులు, సీసీ, బీటీ రోడ్లు లాంటి అభివద్ధి కార్యక్రమాలు జరిగాయి. అల్కాపురి కమ్యూనిటీ హాల్ ఎక్స్టెన్షన్ కోసం రూ.70 లక్షల నిధులు కేటాయించి ప్రారంభించాం. హరిపురి కాలనీలో యూజీడీ బాక్స్ పైపులైన్ పనులను రూ.23 లక్షలతో పూర్తి చేసుకున్నాం.

నవతెలంగాణ : మహిళా భవన్, బస్తీ దావఖానా లాంటివి డివిజన్‌లో ఏర్పాటు చేశారా?

అరవింద శర్మ : మార్గదర్శి కాలనీలో మహిళా భవన్ కోసం రూ.22 లక్షలు కేటాయించి భవన్ ఎక్స్టెన్షన్ కోసం నిధులు మంజూరు చేయించాం. ఎన్టీఆర్ నగర్ ఫేస్ త్రీలో మహిళా భవన్ కోసం రూ.14 లక్షలు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని మంజూరు చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన బస్తీ దావఖాన గతేడాది ఆర్కేపురం పార్కులో ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ : ఇంకా ఎలాంటి అభివద్ధి కార్యక్రమాలు చేపట్టారు?

అరవింద శర్మ : జనప్రియ పాపులర్ రూ.9 లక్షలతో అభివద్ధి పనులు, ఎన్టీఆర్ నగర్ ఫేస్ -3లో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం కోసం రూ.17 లక్షలు, గ్రీనీల్స్ కాలనీ పార్కులోని గోడ నిర్మా ణం కోసం రూ.30 లక్ష లు, చిత్రా లేఅవట్ పా ర్కులో ఓపెన్ జిమ్ కోసం రూ.15 లక్షలు, ఆర్కేపురంలో పైపులైన్ పనుల కోసం రూ.10 లక్షలు, ఉర్దూ మీడియం స్కూల్ ఎక్స్టెన్షన్ కోసం నిధులు కేటాయించారు.

నవతెలంగాణ : డివిజన్‌లో అభివద్ధి ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా?

అరవింద శర్మ : టెలిఫోన్ కాలనీలో మహిళా భవన్, అసోసియేషన్ బిల్డింగ్, సీనియర్ సిటిజన్ బిల్డింగ్, చిల్డ్రన్ పార్క్, హరిపురి కాలనీ సీనియర్ సిటిజన్ బిల్డింగ్ లాంటి ప్రతిపాదనలు మంత్రికి అందజేశాం.

నవతెలంగాణ : అభివద్ధి చేశామంటున్నారు..? జీహెచ్ఎంసీ ఎన్నికల్లో డివిజన్‌లో ఎందుకు ఓటమి పాలయ్యారు.?

అరవింద శర్మ : బీజేపీ నాయకులు మతాల, కులాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకోవడమే తప్ప వారికి అభివద్ధి పట్టదు. ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ ఐదేండ్లలో చేసిన అభివద్ధి శూన్యం. ఈ రెండున్నరేండ్లలలో కూడా కార్పొరేటర్ ఏమీ అభివద్ధి చేయలేదు. డివిజన్ మొత్తం మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివద్ధే కనిపిస్తుంది. బీజేపీ నాయకులు సోషల్ మీడియాలో ఎక్కువగా ఉంటూ ప్రజల మధ్య తక్కువగా ఉంటారు. వారికి ప్రభుత్వం చేసే అభివద్ధి పనులు కంటికి కనిపించవు. బీజేపీ నాయకులకు అభివద్ధితో పని ఉండదు. వారు ఎంతసేపూ సోషల్ మీడియాలో లేనిది ఉన్నట్టు, ప్రభుత్వం చేసిన మంచి పనులను చేయనట్టు ప్రజలను తప్పుదోవ పట్టించారు. డివిజన్‌లో బీఆర్ఎస్ ఎంతో బలంగా ఉన్నది.

నవతెలంగాణ : చివరగా ప్రజలకు ఏం సందేశం ఇస్తారు?

అరవింద శర్మ : మహేశ్వరం నియోజకవర్గం మంత్రి సబితా ఇంద్రారెడ్డి అడ్డా. మంత్రి చేసిన అభివద్ధి పనులే రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీకి కారణం అవుతాయి. నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో ఎంతో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టి అందరి మన్ననలు పొందారు. చెరువుల సుందరీకరణ, పార్కులు, రోడ్లు, మౌలిక వసతులకు పెద్దపీట వేసి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలైన కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్లు, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్, 58, 59 జీవో కింద దాదాపు 46 మందికి పట్టాలు మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- మల్లికార్జుననగర్‌లో పర్యటన



నవతెలంగాణ-అంబర్‌పేట

స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని మల్లిఖార్జున్‌నగర్‌లో ఎమ్మెల్యే వెంకటేశ్ స్థానిక అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రజలకు గతంలో ఎన్నడూ లేని సౌకర్యాలు కల్పించి వారి సంతోషం కోసం పాటు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి బస్తీ వాసులకు వివరించి, లబ్ధిదారులకు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మల్లిఖార్జున్ నగర్‌లో వరద నీరు, డ్రయినేజీ నీరు కలిసిపోవడం వల్ల చాలా సమస్యలు కలుగుతున్నాయని ప్రజలు తెలుపగా, వెంటనే పరిష్కారానికి విడిగా రెండు పైప్ లైన్లు వేసే విధంగా చర్యలు చేపట్టాలనీ, ప్రజలు కోరినట్టు విద్యుత్ దీపాలను కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బస్తీ వాసులు కోరినట్లు, మల్లికార్జున నగర్‌ను ఆనుకుని ఉన్న ఆక్సిజన్ పార్కులో సదుపాయాలను మెరుగు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ సువర్ణ, ఏఈ నికిత, విద్యుత్‌శాఖ అధికారి వెంకట్ రామిరెడ్డి, బాగ్ అంబర్ పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చంద్రమోహన్, పార్టీ నాయకులు మిరియాల రవీందర్, ఆఫ్రోజ్ పటేల్, కంచే మహేష్, రమేష్ నాయక్, నర్సింగ్ రావు, కమలాకర్, రాజేష్, బాలరాజు, శ్రీహరి, నరహరి పాల్గొన్నారు.

డీకే.శివకుమార్‌ను కలసిన గొంటి కుమార్ చౌదరి యాదవ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

కర్ణాటక 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తూ కాంగ్రెస్ కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు డికె.శివకుమార్ ను తమ పార్టీ కర్ణాటక ఇన్‌చార్జి లక్ష్మణ్ యాదవ్‌తో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపినట్టు సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరి యాదవ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బెంగుళూరు సౌత్ ఆర్కేపురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డికె.మోహన్ బాబుకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్టు చెప్పారు. కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తామని ప్రకటించారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం కర్ణాటకలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మత సామరస్యాన్ని చెడగొట్టేలా వ్యవహరిస్తోందన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, విద్య, వైద్య రంగాల్లో సౌకర్యాల లేమి వంటి సమస్యలను పట్టించుకోవడం లేదనీ, అందుకే వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే తమ కర్తవ్యం అని చెప్పారు. బీజేపీ నాయకులు వారు చేసిన మంచి పనులు, వారి నియోజకవర్గాలకు చేసిన సేవ ఏంటో ప్రజలకు వివరించి ఓట్లు అడిగితే బాగుంటుందన్నారు. అలా కాకుండా ఉదయం నిద్రలేచినప్పటి నుంచి రాత్రి నిద్రపోయే వరకు మోడీ ముఖం చూసి బీజేపీకి ఓట్లు వేయండి అంటూ అడుక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. కర్ణాటకలోని ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని ఇప్పటికే నిర్ణయించుకున్నారనీ, ఈ విషయం జీర్ణించుకోలేని బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా ముఖాలను అడ్డం పెట్టుకుని లబ్ది పొందడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో వీరి ఎత్తుగడలు సాగవని కుమార్ చౌదరి యాదవ్ అన్నారు.

అభివృద్ధికి కేరాఫ్ మహేశ్వరం నియోజకవర్గం



- బీఆర్ఎస్ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రటరీ కె.శిశుపాల్ రెడ్డి

నవతెలంగాణ-మీర్‌పేట్

రాష్ట్రంలో అభివృద్ధికి కేరాఫ్‌గా మహేశ్వరం నియోజకవర్గం మారిందని బీఆర్ఎస్ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీ కె.శిశుపాల్ రెడ్డి అన్నారు. నిరంతరం ప్రజల కోసమే పని చేస్తూ.. వాకి అభివృద్ధే తన అభివృద్ధి అంటూ పని చేస్తున్న సబితా ఇంద్రారెడ్డితోనే ఇన్ని పనులు జరుగుతున్నాయని తెలిపారు. మంత్రి సబితా జన్మదినం సందర్భంగా నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. కేవలం మున్సిపల్ నిధులే కాకుండా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, ఎల్ ఆర్ఎస్, ఎస్ఎన్‌డీపీ, తదితర రూ.1300కోట్ల నిధులు తీసుకొచ్చి మంత్రి నియోజ కవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. నిరంతరం ప్రజల అవసరాలను తీర్చుతూ అభివృద్ధి పైనే దృష్టి పెట్టాలని అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించటం వల్లనే ఇంత అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఈ క్రెడిట్ అంతా మంత్రి సబితా ఇంద్రారెడ్డికే దక్కుతుందని చెప్పారు. రాత్రి, పగలు తేడా లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి అవసరాలను, సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని నడిపిస్తున్న నాయకురాలు సబితమ్మ అన్నారు. సీఎం, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి అంటే సబితమ్మ.. సబితమ్మ అంటే అభివృద్ధి అన్నట్టు పని చేస్తున్నారని తెలిపారు. అందుకే ప్రజల మద్దతు సబితా ఇంద్రారెడ్డికే ఉండటానికి నిదర్శనం అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కేవలం సబితా ఇంద్రారెడ్డికే సాధ్యమని తెలిపారు. 24 గంటలు ప్రజల కోసమే.. ప్రజల అభివృద్ధి కోసమే పని చేస్తున్న సబితా ఇంద్రారెడ్డితోనే ప్రతి ఒక్కరూ ఉండాలని కోరారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ



ఉప్పల శ్రీనివాస్ గుప్త
జన్మదినోత్సవం

ప్రత్యేక సంచిక

హైదరాబాద్ | శుక్రవారం | 05 మే, 2023 | 8 పేజీలు

ADVT FEATURE



పేదల కళ్లల్లో ఆనందమే ఆయనకు ఎంతో సంతోషం

రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, ఉప్పల శ్రీనివాస్ గుప్త

ఐనేని భగవంత్‌రావ్
నవ తెలంగాణ -నాగోల్

పేదరికంతో అల్లాడు తున్న వారికి చేయూత నిచ్చి వారి కళ్ళల్లో ఆనందం చూడ డంతోనే ఆయన ఎంతో సంతోషంగా ఉంటారు. తమ బిడ్డ పెండ్లి కుదుర్చు కున్నామని కొంద రు, చదవా లని ఆసక్తి ఉన్నా తమ కుటుంబ ఆర్థిక పరిస్థితుల ప్రభావంతో చదువుకు దూరం అవుతున్నామని మరికొందరు, ఒంట్లో సోకిన జబ్బుకు తగిన వైద్యానికి ఆర్థిక పరిస్థితులు అడ్డుగా వస్తూ ప్రాణాలు కాపాడుకో లేని స్థితిలో ఉన్నామని అర్థిస్తూ మరి కొంతమంది సహాయం కోసం తలుపుతట్టి ఆయనను సంప్రదిం చినా ఎవరికీ కూడా లేదు, కాదు అనకుండా తనకు తోచిన సహాయ సహకరాలు అందిస్తూ మీకు నేను ఉన్నానంటూ భరోసాను నింపుతూ ధైర్యాన్నిస్తూ వారి కళ్ళల్లో ఆనందం తిలకిస్తూ నా చిన్ని సహాయంతో వారు ఎంతో సంతోషిస్తూ.. ఉప్పొంగిపోయే వ్యక్తి.

కుల, మత వర్గ భేదలు లేకుండా ఎవరు వచ్చినా ఆపదలో ఆదుకోవడం ఆయనకు ఆయనే సాటి. ఎక్కడ నూతన దేవాలయాలు నిర్మించినా, ఏ ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు కొరవడినా ఆయన దృష్టికి వస్తే చాలు వారితో చర్చించి ఎంతో కొంత నిధులను సమకూర్చి తన దాన గుణాన్ని చాటుకుంటాడు ఆయనే ఉప్పల శ్రీనివాస గుప్త. ఒకవైపు వ్యాపారం, మరోవైపు రాజకీయంలో చురుకైన పాత్రను పోషిస్తూనే సామాజిక సేవలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాలు పంచుకోవడం ఆయన ఒక నిలువెత్తు నిదర్శనం. అప్పటి ఉమ్మడి మెదక్ జిల్లా ఇప్పటి సిద్దిపేట జిల్లాలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో 1972 మే 5న ఉప్పల అనంతలక్ష్మి విశ్వనాథంలకు మూడవ సంతానంగా జన్మించారు. శ్రీనివాస గుప్తకు ఒక అన్న, ఒక అక్క, ఒక చెల్లెలు ఉన్నారు. శ్రీనివాస గుప్త ఆర్యవైశ్య కులంలో పుట్టారు. వారి కుటుంబ నేపథ్యం



వ్యాపారం చేసేవారు ఆయన తండ్రి విశ్వనాథం అల్లం వ్యాపారం చేస్తుండే వారు . శ్రీనివాస్ గుప్త లక్ష్మీదేవి పల్లెలో ఐదవ తరగతి వరకు విద్యాభ్యాసం చేయగా 6 నుండి 7వ తరగతి వరకు గజ్వేల్ నియోజకవర్గం లోని బట్టిపల్లి గ్రామంలో అక్కడే ఉంటూ వంట చేసు కుంటూ చదువుకోవడం జరిగింది.

ఎనిమిదవ తరగతి సిద్దిపేట ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో చదవగా 9 నుండి 10వ తరగతి వరకు లక్ష్మీదేవిపల్లి గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న నారాయణరావుపేటకు ప్రతినిత్యం నడుచుకుంటూ వెళ్లి చదువుకోవడం జరిగిందని లక్ష్మీదేవి పల్లికి నారాయణ రావుపేటకు మధ్యలో ఒక చెరువు ఉండేదని అది నిండిన సమయంలో మా నడకకు మరో మూడు కిలోమీటర్ల దూరం పెరిగేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పదవ తరగతి పూర్తికాగానే మళ్లీ సిద్దిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదవడం జరిగిందని అప్పుడే మా అమ్మకు గుండెపోటు వచ్చి చనిపోవడం చాలా బాధ కలిగిందని ఎప్పటికీ మర్చిపోలేని ఘటనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సిద్దిపేటలో ఇంటర్ పూర్తి కాగానే హైదరాబాదులోని సిటీ కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదివి తిరిగి మళ్ళీ సిద్దిపేటకు వచ్చి డిగ్రీ రెండవ, మూడవ సంవత్సరం సిద్దిపేట గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో పూర్తి చేశానని తెలిపారు. డిగ్రీ పూర్తి చేయగానే అమెరికా వెళ్లాలని ఆలోచన తట్టింది దీంతో హైదరాబాద్ వచ్చాను. నిట్ లో కంప్యూటర్ కోర్సులోచేరి వైశ్య హాస్టల్‌లో ఉండేవాన్ని అప్పట్లో బస్ పాస్ 40 రూపాయలు ఉండేదని దాని కొని సిటీ అంత తిరిగే వాడిని గుర్తు చేశారు అనంతరం దూర విద్యా విధానంలో పి జి (పొలిటికల్ సైన్స్) పూర్తి చేశానని పేర్కొన్నారు.



శ్రీనివాస్ గుప్త రాజకీయ ప్రవేశం...

డిగ్రీ చదువుతున్న రోజుల్లో 1991-1992 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎన్ఎస్ యు ఐ లో చేరినట్లు, ఎన్ ఎస్ యు ఐ లో చురుకైన పాత్రను పోషించడంతో యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా ఆ తర్వాత బొత్స సత్యనారాయణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసినట్లు అయన తెలిపారు. మూడు పర్యాయాలుగా రైల్వే బోర్డు సభ్యునిగా అనంతరం మద్యం విమోచన ప్రచార కమిటీ సభ్యునిగా ఉంటూ చిన్న వయస్సులో మద్యానికి బానిస కాకుండా అనేక కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులను నిర్వహించారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అద్భుతంగా పురోగమిస్తుందని, కేసీఆర్ నాయకత్వంలో పనిచేయాలనే సంకల్పంతో యువ నాయకుడు కేటీఆర్ నాయకత్వంలో 500 కార్లు, రెండు వేల బైకులతో పదివేల మందితో భారీ ర్యాలీగా వెళ్లి తెలంగాణ భవనంలో తెరాస పార్టీలో ... 2వ పేజీలో



మొదటి పేజీ తరువాయి...

శ్రీనివాస్ గుప్త రాజకీయ ప్రవేశం...

చేరడం జరిగింది. అప్పటినుండి నేటి వరకు కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు ఏ బాధ్యతను అప్పగించిన, ఏ పిలుపు ఇచ్చిన వాటిలో పూర్తిగా పాల్గొని వాటి ని విజయవంతం చేసినట్లు చెప్పారు. తెరాస పార్టీకి తాను అందించిన సేవలను గుర్తించి అధిష్టానం సీఎం కేసీఆర్ టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ బాధ్యతను



అప్పగించారు. దీంతో పర్యాటక అభివృద్ధికి ఎంతో కృషి చేసి అవార్డులను కూడా తెచ్చిపెట్టారు. తెలంగాణ రాష్ట్రంలో కాకుండా ఇతర దేశాలలో కూడా తెలంగాణ పర్యాటక సంస్థ తరపున ఎన్నో కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ సాంస్కృతిని సంప్రదాయాలను పరిచయం చేసి ఎన్నో మన్ననలు పొందారు.



శాసనసభ్యుడిగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టి అధ్యక్షా అనాలి అనేది నా కోరిక అని శ్రీనివాసగుప్త చెప్పారు. అదేవిధంగా ఆట పాటల లో కూడా చురుకైన పాత్రను పోషిస్తారు వాలీబాల్ ప్లేయర్ గా గుర్తింపు తెచ్చుకొన్న శ్రీనివాస గుప్తా చదువుకునే రోజుల్లో ఎన్నో ప్రైజులను తీసుకున్నారు. అదే మమకారంతో క్రీడలను ప్రోత్సహిస్తూ అటు తన సొంత జిల్లాలో ఇటు నాగోల్ ప్రాంతాల్లో వాలీబాల్ ,క్రికెట్ టోర్నమెంట్ల నిర్వహిస్తుంటారు. ఆర్యవైశ్య అసోసియేషన్ ఏ కార్యక్రమాలు చేపట్టినా అన్ని తానై ముందుండి నడిపిస్తూ విజయదంఖా ను మోగిస్తూ ఇటు వైశ్యుల లో అటు సమాజం లో మన్ననలు అందుకుంటున్నారు. రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ ఇచ్చిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా గాంధీజీ, అంబేద్కర్ మహానేతలతో పాటు, కేసీఆర్, కేటీఆర్, తన పుట్టినరోజున మొక్కలు నాటి అవి పెద్దయ్యే వరకు సంరక్షణ బాధ్యత తీసుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం అని చెప్పవచ్చు.



బావితరాలకు అభివృద్ధి పథకాలను
అంధించిన ఘనత కేసీఆర్‌దే



నవతెలంగాణ -నాగోల్

భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని నగరాలలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్వేలు, అందమైన రోడ్ల విస్తరణలు చేపట్టి ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపట్టారు. డ్రైనేజీ వ్యవస్థలో కూడా ఎస్ ఎన్ డి పి పథకం ద్వారా డ్రైనేజీ వ్యవస్థలను నూతన నిర్మాణాలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాలలో వైకుంఠ ధామాలు ,రైతు వేదికలు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ లాంటి ఎన్నో అభివృద్ధి పథకాలు చేపట్టి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి వైపు తీసుకెళ్లారని అన్నారు.

"నాడు వలస వెళ్లిపోయి కళాయి నమైన పల్లెలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కెసిఆర్ నాయకత్వం లోని టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలతో పల్లెలన్నీ పచ్చటి పంట పొలాలతో, నీటి చెరువులతో నేడు కళకళలాడు తున్నాయి. దేశంలోనే ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుంటూ ఇతర రాష్ట్రాల్లో కూడా మన పథకాలను అమలుపరిచే స్థాయికి మన రాష్ట్రం ఎదిగిందని దీని కి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపే. ఇప్పటికైనా అధికార దాహం కోసం ప్రతిపక్షాలు చేస్తున్న నిందారోపణలను మానుకోవాలి. కేసీఆర్ మనకు, మన ప్రాంతానికి, మన పల్లెకు, మన రాష్ట్రానికి చేసిన అభివృద్ధి, ప్రజాసంక్షేమ పథకాలు కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందని వారికి భవిష్యత్తులో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధం కావాలి" అని ఆయన రాష్ట్ర ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మన రాష్ట్ర అభివృద్ధితోపాటు కేసీఆర్ నాయకత్వంలో దేశ అభివృద్ధి కి కూడా తోడ్పడాలని కేసీఆర్ నాయకత్వాన్ని బల పరుస్తూ మరోసారి తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ను అధికారం లోకి తేవడమే కాకుండా దేశ రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషించే దిశగా మనమంతా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల సత్తా ఏంటో చాటుకోవాలని ఆయన కోరారు.

చిన్నతనంలో ఎన్నో రకాల ఆలోచనలు..
ఉద్యోగం కోసం ఎన్నో ప్రయత్నాలు

నవతెలంగాణ -నాగోల్

అమెరికాలో ఎమ్మెస్సీ చేసి తిరిగి హైదరాబాద్‌లో వ్యాపారం చేయాలనే తపన ఉండేదని అది సాధ్యపడలేక పోయిందని దీంతో ప్రభుత్వ ఉద్యోగం సపాదించాలని మనసులో పడింది వెంటనే ఏ పి పి ఎస్ సి గ్రూప్ థర్డ్ నోటిఫికేషన్ విడుదల చేసింది విలేజ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఉద్యోగానికి ప్రయత్నించాను కానీ రాలేదు , ఆ వెంటే సబ్ ఇన్స్పెక్టర్ నోటిఫికేషన్ వచ్చింది. దాంట్లో కూడా ఫిజికల్ టెస్ట్ పాస్ అయ్యాను కానీ రిటర్న్ టెస్ట్ లో నెగ్గుకు రాలేకపోయాను. అన్నయ్య ప్రభుత్వ టీచర్ కావడంతో అప్పట్లో ప్రభుత్వం ఉద్యోగం సంపాదించాలన్న కసి, కోరిక బలంగా ఉండేది కానీ ఉద్యోగం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. బ్రతుకుతెరువు కోసం ప్రభుత్వ ఉద్యోగమే ఒకటే మార్గమా కాదని నిర్ణయించుకుని ఏదో ఒక చిన్న పరిశ్రమ స్థాపించాలనే ఆలోచన తో ముందుకు సాగినట్లు శ్రీనివాస్ గుప్త తెలిపారు. అప్పటికే నాన్నగారు అల్లం వ్యాపారం చేసేవారు రైతుల నుండి సేకరించి బీదర్ , హైదరాబాద్‌లకు సరఫరా చేసేవారు వాటి వెంట నేనే వెళ్లేవాడిని అక్కడ వ్యాపారం అంటే ఏంటి కొంచెం నేర్చుకోవడం జరిగింది. ఆ తర్వాత సిద్దిపేటలో, హైదరాబాదులోని బేగం బజార్లో డాక్టర్ కర్తార్ సింగ్ ఆస్పత్రి





ముందు మెడికల్ షాప్ ని కూడా నిర్వహించడం జరిగిందని వివరించారు. అలా వ్యాపారం లోకి వచ్చి గ్రామీణ ప్రాంతం లో రైతులకు కావలసిన విత్తనాలను పెస్టిసైడ్స్ ను మరియు ఆర్థిక సహాయం అందించడం , అలాగే రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ అలా వ్యాపారం లో నిలదొక్కుకుని 1996లో సాయి శ్రీనివాస బాటిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఎంటి బాటిల్స్ రీసైక్లింగ్ వ్యాపారాన్ని 20 మంది కార్మికులతో ప్రారంభించాం అది రోజు రోజుకు అభివృద్ధి చెందుతూ నేడు 1100 నుండి 1200 మంది కార్మికులు పని చేస్తూ ఉపాధి పొందుతున్నారని చెప్పారు.







కులమతాలకు అతీతంగా సహాయం అందిస్తున్న

ఉప్పల ఫౌండేషన్

UPPALA FOUNDATION

- పేదింటి ఆడ బిడ్డల పెళ్లిళ్లకు మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజుల సహాయం

నవతెలంగాణ - సిటీ బ్యూరో

తన సంపాదనలో ఎంతో కొంత పేదలకు సహాయం చేయాలనే సంకల్పంతో ఉప్పల ఫౌండేషన్ స్థాపించాం. అప్పటి నుండి ఉప్పల పౌండేషన్ ద్వారా ప్రధానంగా పేదవారి ఆడబిడ్డల పెళ్లిళ్లకు మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులను ఇవ్వాలని ఎజెండగా నిర్ణయించుకున్నాం. ఎందుకంటే పుస్తె, మెట్టెలు ఇవ్వడం ఎంతో పుణ్యకార్యంగా భావిస్తున్నట్లు శ్రీనివాసగుప్త తెలిపారు. కులంతో సంబంధం లేకుండా ఫోన్ చేస్తే చాలు పుస్తే, మెట్టెల ను పంపే వాళ్ళమని దీంతో ఉప్పల శ్రీనివాస గుప్త పుస్తే, మెట్టెలు ఇస్తారని అందరికీ తెలిసిపోయి ఒక బ్రాండ్‌గా మారి పోయిందని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. 1996 నుండి ఇప్పటివరకు దాదాపు ఐదువేల మందికి పైగా మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులతో పాటు బియ్యం కూడా అందించడం జరిగింది చెప్పారు. ఇవే కాకుండా అనాథ వసతి గృహంలోని పిల్లలకు నోటు పుస్తకాలు, ఫీజులు చెల్లించడం వాళ్లకు దుస్తులను పంపిణీ చేయడం, కొందరిని దత్తత తీసుకొని చదివించడం చేస్తున్నామని పేర్కొన్నారు. శీతాకాల సమయంలో నగరంలో రోడ్ల పక్కన నిద్రించే వారికి దుప్పట్లు పంపిణీ చేస్తామని ఎంతో మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు బట్టలను ఇవ్వడం జరుగుతుందని మలక్‌పేటలోని డెఫ్ అండ్ డేమ్ స్కూల్ కు కూడా ఆర్థిక సాయం అందించడం జరిగిందని తెలిపారు. వికలాంగులకు వీల్ చైర్స్, స్టిక్స్ ఉప్పల్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా అత్యవసర రోగులకు సకాలంలో వైద్యం కోసం తరలించేందుకు రూ॥ 25 లక్షల వ్యయంతో అంబులెన్స్‌ను వనస్థలిపురం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి ఇచ్చినట్లు చెప్పారు.

1996 నుండి ఇప్పటివరకు దాదాపు ఐదువేల మందికి పైగా మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులతో పాటు బియ్యం కూడా అందించడం జరిగింది చెప్పారు. ఇవే కాకుండా అనాధ వసతి గృహంలోని పిల్లలకు నోటు పుస్తకాలు ఫీజులు చెల్లించడం వాళ్లకు దుస్తులను పంపిణీ, చేయడం కొందరిని దత్తత తీసుకొని చదివించడం చేస్తున్నామని పేర్కొన్నారు.



అదే విధంగా తలేస్మియా వ్యాధితో బాదపడుతున్న వారికి నిరంతరం రక్తం అవసరం ఉంటుందని దీనితో సంబంధిత డాక్టర్లు సంప్రదించగా అప్పటి నుండి రక్త దాన శిభిరాలను నిర్వహించి సేకరించిన రక్తాన్ని వారికి అందించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే 1000 యూనిట్ల రక్తాన్ని అంధించిన్నట్లు శ్రీనివాన్ గుప్త వివరించారు. సొంత ఊరు లక్ష్మీదేవి పల్లిలో 600 గజాలలో ఉన్న తమ ఇంటిని కూల్చివేసి గ్రామానికి సామాజిక భవన నిర్మాణం చేపట్టామని అదేవిధంగా ఆంజనేయ స్వామి దేవాలయానికి తమ సొంత ఖర్చులతో పూర్తి నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. పుట్టిన ఊరు కాబట్టి ఊరు ప్రజలకు ఏ సమస్య వచ్చినా తమకు సమాచారం ఇస్తే వెంటనే స్పందించి పరిష్కారానికి తనవంతుగా ఎల్లప్పుడూ కృషి చేస్తున్నానని అన్నారు. నిరంతరం సామాజిక సేవ చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిల వాలన్నదే తన తపన అని ఉప్పల శ్రీనివాస్ గుప్త తెలిపారు.









విపత్తులు సంభవిస్తే సేవ చేయడంలో...

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్లు



నవతెలంగాణ నాగోల్.

దేశంలో కానీ, రాష్ట్రంలో కొని ఏదైనా విపత్తు సంభవిస్తే సేవ చేయడంలో ఉప్పల ఫౌండేషన్ ,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్లు ముందు ఉంటాయని అన్నారు. కరోనా కష్టకాలంలో ఒక ఫంక్షన్ హాల్ను తీసుకొని రోజుకు 2000 మంది చొప్పున దమ్ క బిర్యాని వండి నగర పరిసరాలలో ,మురికివాడలలో ,బస్టాండ్లలో ,రైల్వే స్టేషన్లలో, రోడ్లపై ఉండే యాచకులకు తామే దగ్గర ఉండి బిర్యాని ప్యాకెట్లను పంపిణీ చేసి వారి ఆకలి తీర్చినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఆ సమయంలో 15 రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు ఉండే 14వేల జూట్ కిట్లను నిరుపేదలకు అందించే ఆదుకోవడం జరిగిందని చెప్పారు. ఉత్తరం, దక్షిణ భారతదేశంలో ఉన్న వైశ్యులంతా ఒకే గోడుకు కిందకు తీసుకు రావడం కోసం జైపూర్ కు చెందిన రామ్ దాస్ అగర్వాల్ ఇంటర్నేషనల్ వైశ్యా ఫెడరేషన్ స్థాపించారని స్థాపించి ఇప్పటికి పది సంవత్సరాలు గడుస్తుందని చెప్పారు. ఈ ఐ వి ఎఫ్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న. వైశ్యుల ను రాజకీయంగా ,ఆర్థికంగా ముందుకు తీసుకురావడమే ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అని, రాందాస్ అగర్వాల్ బిజెపి పార్టీలో నేషనల్ కౌన్సిల్ ట్రెజరర్ గా పనిచేశారని వాజ్పేయి ప్రధానమంత్రి ఉన్న కాలంలో కీలకంగా వ్యవహరించారని తెలిపారు.

కన్యకాపరమేశ్వరి దేవాలయంలో వెయ్యి మందితో

ఐవీఎఫ్ మహిళా బృందం ఆధ్వర్యంలో



నవతెలంగాణ నాగోల్.

ఆధ్యాత్మికంగా కొత్తపేటలో కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వెయ్యి మందితో రథ సప్తమి వేడుకల నిర్వహించామని ఐవిఎఫ్ మహిళా బృందం ఆధ్వర్యంలో కైలాసగిరి నోములను నిర్వహించి గిన్నిస్ బుక్ లో రికార్డు దక్కించుకు న్నామని అదేవిధంగా నూతనంగా షిరిడి సాయిబాబా మందిరంతో పాటు ఇతర దేవాలయాల నిర్మాణం చేసిన తప్పకుండా విరాళాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కె.వి రమణాచారి ఐఏఎస్ ఆధ్వర్యంలో ఆనంద నిలయం అనే ఓల్డ్ ఏజ్ హెూమ్ నిర్వహణ జరుగుతుందని ఆ హెూంకు తాను ట్రస్ట్ మెంబర్గా ఉండడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.

అమ్మానాన్నల జ్ఞాపకార్థంగా

అమ్మానాన్నల జ్ఞాపకార్థంగా ఉప్పల విశ్వనాథం అనంతలక్ష్మి పేరుతో గదిని నిర్మించాం



నవతెలంగాణ నాగోల్.

అమ్మానాన్నల జ్ఞాపకార్థంగా అక్కడ ఉప్పల విశ్వనాథం అనంతలక్ష్మి పేరుతో ఒక గదిని కట్టించాను మా అమ్మానాన్నలు ఇప్పుడు బ్రతికి ఉంటే నా అభివృద్ధిని చూసి ఎంతో సంతోషించే వారిని శ్రీనివాస గుప్తా అన్నారు. జీవితంలో ఎవరైనా సరే ఎంత ఎత్తుకు ఎదిగిన ఈ ప్రపంచాన్ని పరిచయం చేసిన అమ్మ నాన్నలను, చదువు ను నేర్పి జ్ఞానాన్ని అందించిన గురువులను , పుట్టి పెరిగిన ఊరిని ఎప్పటికీ మరువ వద్దని ఆయన పేర్కొన్నారు. వైశ్య హాస్టల్లోఉండి చదువుకున్న మమకారంతో నా వంతుగా ఏమైనా చేయాలని ఆలోచనతో హాస్టల్లో ఒక గదికి డోనర్ అయ్యానని దానికి ఉప్పల శ్రీనివాస గుప్తా స్వప్న అని పేర్లు ఉంటాయని ప్రస్తుతం ట్రస్ట్ సభ్యుడినని, భవిష్యత్తులో అధ్యక్షుడిని కూడా కావచ్చునేమోనని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అగ్ర నాయకులతో...



నేడు తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో

ఐవిఎఫ్ శాఖలు ఏర్పాటు

నవతెలంగాణ నాగోల్.

నేడు తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో ఐ వి ఎఫ్ శాఖలను ఏర్పాటు చేశామని క్రియాశీలకంగా పనిచేస్తున్నాయని చెప్పారు. వైశ్యులలో కూడా పేదరికం అనుభవించేవారు ఉన్నారని దీంతో ఐవీఎఫ్ ద్వారా వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ఎంతో మందిని ఆర్థికంగా బలోపేతం చేయడం జరిగిందని తెలిపారు. వైశ్యులలో కూడా ఐఏఎస్ ,ఐపీఎస్ ,ఐఆర్ఎస్ ల స్థాయికి ఎదగాలని ప్రోత్సహిస్తూ వారి చదువుకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని ఇప్పటికీ 26 మందికి సివిల్స్ కు ఎంపికైన వారికి ఆర్థిక సాయం అందించినట్లు శ్రీనివాస గుప్త వివరించారు.

చదవాలని ఆసక్తి ఉండి పేదరికంతో వెనుక అడుగు వేస్తున్న వైశ్య విద్యార్థులకు ఒక వైపు ఆర్థిక సహాయం చేస్తూ మరో వైపు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపట్టి ఎంతో మంది విద్యార్థులకు చదువులను కొనసాగించి ఉన్నత చదువులకు ఐవీఎఫ్ కృషి చేసినట్లు వివరించారు.



మా ప్రాంతానికి ఆయన ఒక దేవుడు

లక్ష్మీదేవి పల్లె సర్పంచ్ బొంగరం మంజుల శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ -సిటీ బ్యూరో

సిద్దిపేట జిల్లా లక్ష్మీదేవి పల్లి మా గ్రామంలో పుట్టి పెరిగి అంచెలంచలుగా ఎదిగి ఉన్నత స్థాయిలో కి చేరిన ఉప్పల శ్రీనివాస గుప్త తమ ప్రాంతానికి ఒక దేవుడు లాంటివారని ఆ గ్రామ సర్పంచ్ బొంగురం మంజుల శ్రీనివాస్ రెడ్డి మరియు బంజేరపల్లి సర్పంచ్ శంకర్రావులు అన్నారు. ఆర్యవైశ్య కులంలో పుట్టినా చిన్నతనం నుండే కుల, మత వర్గాలకు అతీతంగా స్నేహ భావంతో మెలుగుతూ అప్పట్లోనే గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతూ సామాజిక సేవలు అందిస్తుండే వారని తెలిపారు. శ్రీనివాస గుప్త నాన్న అల్లం వ్యాపారం చేస్తూ చుట్టుముట్టు పరిసర గ్రామాలలో ఎంతోమంది ఆసాములను కలిగి ఉండేవారని ఆయన నమ్ముకున్న ఆసాము లకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందించి ఆదుకునే వారని ఆయన అడుగుజా డల్లోనే శ్రీనివాస గుప్త వ్యాపార పరంగా దినదినాభివృద్ధి చెందుతూ ఎంతోమందికి ఆర్థికంగా, సామాజికంగా సేవలందిస్తూ ఆసరాగా నిలుస్తు న్నారని వారు అన్నారు. సర్పంచ్ మంజుల రెడ్డి భర్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస గుప్తతో ఉన్న చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. గ్రామంలో పూర్వం ఎప్పుడో నిర్మించిన ఆంజనేయ స్వామి దేవాలయం శిథిలావస్థకు చేరడంతో ఆయనే స్వయంగా సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో దేవాలయాన్ని నూతనంగా నిర్మించి ప్రతి ఏటా దేవాలయంలో జరిగే శ్రీరామనవమి ,తదితర పండగల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఎంతోమందికి ఆకలి తీర్చుతున్నారని అన్నారు. అదేవిధంగా లక్ష్మీదేవి పల్లెలోని తన సొంత ఇంటిని కూల్చివేసి 600 గజాల స్థలాన్ని కమ్యూనిటీ భవన నిర్మాణానికి విరాళంగా ఇచ్చారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తమ గ్రామంలో ఎవరికి ఎటువంటి ఆపద వచ్చినా అనారోగ్యానికి గురైన ఒక పెద్దగా అన్ని తానై ముందుకొచ్చి ఆదుకుంటారని చెప్పారు. గ్రామానికి ఎప్పుడు వచ్చినా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పేరుపేరునా పిలిచి అక్కున చేర్చుకుంటారని వివరించారు. ఎంత ఎదిగిన పుట్టిన ఊరును, కన్నతల్లిని మరువద్దనే దానికి ఆయనే ఒక నిఘంటువు అని పేర్కొన్నారు. తమ అవసరాల నిమిత్తం హైదరాబాద్ వచ్చామంటే తప్ప కుండా ఆయనను కలిసి వెళతామని వెళ్లిన ప్పుడు మొదట్లో భోజనం చేశారా అని భోజనం తర్వాతే మీరు వచ్చిన పని ఏంటి అని అడుగు తుంటారని చెప్పారు. అలాంటి వ్యక్తి వైశ్యకులం లో ఉండడం అరుదు అని తమ గ్రామానికి చెందిన వారై ఉండడం ఎంతో అదృష్టంగా భావిస్తామని చెప్పారు. నిత్యం ప్రజాసేవ అంటూ తపనపడే వ్యక్తి సేవలు సమాజానికి ఎంతో అవ సరం అలాంటి వ్యక్తి మరిన్ని ఉన్నత పదవులు పొంది సమాజానికి మరిన్ని సేవలందించి లక్ష్మీ దేవి పల్లె నే కాకుండా రాష్ట్ర ప్రజలు గర్వించదగ్గ స్థాయికి ఎదగాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.



అన్నా మాకు ఆపద ఉందంటే దాన్ని తీర్చడానికి

శీనన్న ముందు వరుసలో ఉంటారు

తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దవూరే బ్రహ్మయ్య.



నవ తెలంగాణ- సిటీ బ్యూరో

రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఆర్యవైశ్యుల సంఘం జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నా మాకు ఆపద ఉంది అని అడిగితే చాలు దాన్ని తీర్చి ఆదుకోవడానికి ముందు వరుసలో ఉంటాడని తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దవూరే బ్రహ్మయ్య తెలిపారు. ఉప్పల్ ఫౌండేషన్ ద్వారా పెళ్లి చేసుకునే ఎంతోమంది నిరుపేద ఆడబిడ్డలకు ఉచితంగా ఆయన చేతుల మీదుగా మంగళసూత్రం మెట్టెలు చీర కుంకుమ గాజులతో పాటు బియ్యాన్ని ఇస్తూ భరోసా కల్పిస్తున్నారని అన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవ చేస్తూ మీకు నేనున్నాను అంటూ ఒక సామాజిక సేవకుడిగా, రాజకీయ నేతగా ఒక వ్యాపారవేత్తగా, ముందుకు వెళ్తున్నారని బ్రహ్మయ్య పేర్కొన్నారు. ఒక విద్యార్థి నాయకునిగా రాజకీయాల్లోకి ప్రవేశించిన శ్రీనివాస గుప్తా అంచలంచలుగా ఎదుగుతూ అధిష్టానం ఏ పని అప్పచెప్పిన అది విజయవంతం అయ్యే వరకు నిద్రపోడని అన్నారు. దీంతో శ్రీనన్న సేవలను గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ టూరిజం చైర్మన్ పదవిని ఇచ్చారు ఇచ్చిన పదవికి న్యాయం చేసి పదవికే వన్నెతెచ్చిన నాయకునిగా అందరి మనసులను గెలుచుకొని నేడు చట్టసభల్లో అడుగులు వేయడానికి కూడా ముందు వరుసలో ఉన్నాడని చెప్పవచ్చునని బ్రహ్మయ్య అన్నారు. తాము ఏ చిన్న కార్యక్రమాన్ని చేపట్టినా పిలవగానే వచ్చి తమ సందేశంతో మమ్మల్ని మరింత ఉత్తేజ పరుస్తాడని దీంతో శ్రీనన్న అంటే మాకు అంత అభిమానం అన్నారు. నిత్యం పేదల వెంట ఉండే శ్రీనివాస గుప్తా కు భవిష్యత్తు లో అధిష్టానం ఆలోచించి ఒక మంచి నిర్ణయం తీసుకొని చట్ట సభల్లోకి పంపుతారని ఆశిస్తూ ఆయనకు మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.



ఆర్యవైశ్యులకు కేసీఆర్ నాయకత్వంలోనే సముచిత స్థానం

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి-ఉప్పల శ్రీనివాస్ గుప్త

నవ తెలంగాణ -నాగోల్.

ఆర్యవైశ్యులకు 75 సంవత్సరాల కాలంగా ఎప్పుడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక కెసిఆర్ నాయకత్వంలోనే 8 సంవత్సరాల కాలంలో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకొని గుర్తింపు, సముచిత స్థానం లభించి, సరైన న్యాయం చేకూరిందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త తెలిపారు. తెలంగాణలో కేసీఆర్ వైశ్యులకు పెద్దపీట వేసి ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, కార్పొరేషన్ చైర్మన్ లు గా మునిసిపల్ చైర్మన్ ల పదవులతో పాటు తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవులు ఇచ్చి ఎంతో గౌరవించారని ఆయన పేర్కొన్నారు. పదవులతోపాటు వైశ్యుల సంక్షేమ భవనం కోసం ఉప్పల్ భాగాయత్ లో ఐదు ఎకరాల స్థలాన్ని కూడా ఇచ్చారని ఆయన వివరిస్తూ ఆర్యవైశ్యులు వ్యాపారం చేయడంతో పాటు సామాజిక సేవలను ముందుంటారని అటువంటి వారికి ఏ పదవిని ఇచ్చినా కష్టపడి పని చేస్తూ ఆ పదవికి వన్నె తెస్తారని దీంతో కోటి రూపాయలు ఇచ్చి అయినా కోమట్లతో సోపతి చేయమని ముఖ్యమంత్రి కెసిఆర్ అంటుంటారని శ్రీనివాస గుప్త ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రామంలో ఒక వైశ్య కుటుంబం ఉందంటే ఆ గ్రామానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించి ఆదుకోవడం లో ఎలాంటి ఇబ్బందులు ఉండవని నాటి పెద్దలు అంటుండేవారని అంత మహోన్నతమైన వైశ్యులు వ్యాపారం చేయడమే కాకుండా విరాళాలు, దానధర్మాలు, సామాజిక సేవలు అందించడంలో కూడా వెనకాడరని ఆయన అన్నారు. అటువంటి వైశ్యులను గుర్తించిన కేసీఆర్ ప్రభుత్వం రాజకీయాలలో కూడా ప్రాతినిధ్యాన్ని కల్పించి వారి సేవలను అందిపుచ్చుకోవాలని ఎన్నో అవకాశాలను కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నారని శ్రీనివాస గుప్త తెలిపారు. అట్టడుగున ఉన్న పేద వైశ్య కుటుంబాల కు కూడా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వర్తింపచేస్తూ ఎంతోమంది వైశ్యుల కు కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి, తదితర సంక్షేమ పథకాలను అందించి ఆదుకోవడం జరిగిందని తెలిపారు. గతంలో పవర్ హాలిడేస్ లు, అప్రకటిత విద్యుత్ కోతలు ఉండేవని కానీ నేడు నిరంతరాయంగా 24 గంటల నాణ్యతమైన విద్యుత్తును అందిస్తున్నారని దీంతో తెలంగాణ రాష్ట్రంలోని వర్తక వ్యాపారులు ప్రశాంతంగా తమ తమ వ్యాపారులు చేసుకుంటూ ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఆర్యవైశ్యులకు ఏ ముఖ్యమంత్రి ఇవ్వని పదవులు కేసీఆర్ కల్పించారని, అంతేకాకుండా పలు జిల్లాల లోని వైశ్య భవనాలకు నిధులను, స్థలాలను కేటాయించిన ఘనత కేసిఆర్ దేనని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఉన్న అగర్వాల్, జైన్స్, గుప్త, ఖడల్ వాల, శెట్టి లాంతా సమన్వయంతో ఒక్కతాటిపై నిలిచి రాబోయే రోజుల్లో వైశ్యుల గౌరవాన్ని కాపాడుతూ వారి సంక్షేమానికి పాటుపడుతున్న బి.ఆర్.ఎస్ పార్టీ గెలుపునకు మనమంతా కృషి చేయాలని ఉప్పల శ్రీనివాస గుప్త దేశ వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులకు పిలుపునిచ్చారు.





కుటుంబ నేపథ్యం...



నవ తెలంగాణ -నాగోల్.

ఉప్పల శ్రీనివాస్ గుప్త భార్య ఉప్పల స్వప్న ఆయనకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు సాయికిరణ్, చిన్న కుమారుడు సాయి తేజ. శ్రీనివాస్‌ను మీ విజయ రహస్యం ఏమిటి అని అడగ్గా తన భార్య స్వప్ననే విజయ రహస్య మని తాను తీసుకుంటున్న నిర్ణయాలను కాదనకుండా వెన్ను తట్టి ప్రోత్సహించడం వల్లే ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆయన ప్రజాసేవ చేయడమే మాకు ఇష్టం. ఆపద సమయంలో ఆదుకోవడం ఆయనకు అలవాటుగా మారడం హర్షించదగ్గ విషయ మని అన్నారు. ఆయనలో ఏనాడు కూడా కోపం చూడలేదని తెలిపారు .ఆయనకి ఇష్టమైన ఆహారం వెజిటేరియన్ బిర్యాని, ఇష్టమైన హీరో మెగాస్టార్ చిరంజీవి, ఆధ్యాత్మిక ప్రదేశం శిరిడి సాయినాథుని సన్నిధి అని తెలిపారు.

ఇప్పటివరకు మీకు ఎక్కడ సంతోషాన్ని ఇచ్చిందని అడగ్గా చైర్మన్ గా నియామకం అని చెప్పారు. కదిలించిన సన్నివేశం అమ్మను కోల్పోవడం, ఖాళీ సమయాల్లో పాటలు పాడడం షెటిల్ ఆడటం ఫ్రెండ్స్ క్లబ్ టోర్నమెంట్ ఏర్పాటు అని శ్రీనివాస గుప్త తన అభిప్రాయాలను నవతెలంగాణతో పంచుకున్నారు. ప్రభుత్వం అందరికీ ఉద్యోగాలు ఇవ్వలేదు యువత ఉద్యోగం కోసం ప్రయత్నం చేయకుండా స్వయం ఉపాధి, వ్యాపారం చేస్తే వారే పదిమందికి ఉద్యోగాలు ఇవ్వగలరని ఆ దిశకు నేటి యువతరం ఆలోచించాలని ఆయన నేటి యువతకు సందేశం ఇచ్చారు. కెసిఆర్ ,కేటీఆర్ ఆలోచనల మేరకు ఒక క్రమశిక్షణ గల సైనికుడిగా పని చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను, రాష్ట్ర అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి కళ్ళకు కట్టినట్లుగా అవగాహన కల్పించి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని అన్నారు. భవిష్యత్తులో కేసీఆర్, కేటీఆర్ ఆదరించి అవకాశం కల్పిస్తే తాను ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు శ్రీనివాసు గుప్త ఈ సందర్భంగా ప్రకటించారు. సేవా తాత్పర్యుడు , దాన గుణ శీలుడు, నిరంతరం ప్రజాసేవ నే తమ ధ్యేయంగా ముందుకు వెళుతున్న ఉప్పల శ్రీనివాస గుప్త నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని సామాజిక సేవలను కొనసాగిస్తూనే రాజకీయాలలో మరింత ఉన్నత స్థానానికి చేరుకొని ఉన్నతపదుల అధిరోహించాలని కోరుకుంటూ నవ తెలంగాణ తరపున ఉప్పల శ్రీనివాస గుప్త కు 51 వ జన్మదిన శుభాకాంక్షలు.



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దేశానికి సేవలందించేందుకు..

ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కృషి చేయాలి

టూరిజం మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ నాగోల్.

దేశంలోని 150 కోట్ల ప్రజలు సీఎం కేసీఆర్ నాయకత్వం కోరుకుంటున్నారని దీంతో ఆయన దేశానికి సేవలందించడానికి ప్రతి బి.ఆర్.ఎస్ కార్యకర్త ఒక సైనికుడిలా కృషి చేస్తూ కెసిఆర్ను దేశ ప్రధానిగా చూడాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త బి.ఆర్.ఎస్ కార్యకర్తలకు ఆయన జన్మదిన సందర్భంగా పిలుపునిచ్చారు.

గడచిన 8 సంవత్సరాల క్రితం సమైక్య పాలనలో ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి చెందిన తెలంగాణ ప్రాంతానికి గల తేడాలను తెలంగాణ ప్రాంతంలోని ప్రతి గడప, గడపకు వెళ్లి వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలతో పాటు అన్ని రంగాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యం పరుస్తూ అధికార దాహంతో మతవిద్వేషాలను రెచ్చగొడుతూ కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ కనివిని ఎరుగని రీతిలో ధరలను పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తున్న బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు బి ఆర్ ఎస్ కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని ఉప్పల శ్రీనివాస గుప్త పేర్కొన్నారు.

పదవులు దక్కలేదని నిరుత్సాహానికి గురి కాకుండా పనిచేసే వారికి ఏ రోజునైనా పదవి తప్పకుండా వరిస్తుందని భావిస్తూ ఎలాంటి గ్రూప్ తగాదాలకు కు తావు ఇవ్వకుండా సమన్వయంగా మెలుగుతూ బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రతి పల్లెకు, పట్టణానికి, గల్లికి తీసుకు వెళ్లాలని కోరారు.

బి ఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేస్తూనే ఎన్నికల యుద్ధం ఎప్పుడు వచ్చిన సిద్ధంగా ఉంటూ మూడవసారి తెలంగాణ రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం వచ్చేలా హ్యాట్రిక్ సాధించాలని, అదేవిధంగా కేసీఆర్ ని ప్రధానిగా చూడాలనే దిశగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో కుల, మత, వర్గ విభేదాలు లేకుండా అన్ని వర్గాల వారికి సమన్యాయంగా అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాల అందిస్తూ ఆదుకుంటున్నారని ,అదేవిధంగా భావితరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని రంగాలను అభివృద్ధి వైపు పయనింప చేస్తూ ముందుకు వెళ్తున్నారని అన్నారు.

దేశంలోని ఎక్కడ లేని విధంగా అమలవుతున్న పథకాలను చూసి తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దు రాష్ట్రంలో ఉన్న కర్ణాటక, బీదర్ , ల తో పాటు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రజలు కేసిఆర్ లాంటి నాయకుడు మాకు ఉంటే బాగుండేదని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూనే తెలంగాణ ప్రాంతంలో మా ప్రాంతాలను కలిపి మాకు కూడా ఉచిత కరెంటు, రైతు బంధు పథకాలు తో పాటు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నటువంటి ప్రజాసంక్షేమ పథకాలు మాకు అందేలా చూడాలని కోరుకుంటున్నట్లు శ్రీనివాస గుప్త తెలిపారు. అమెరికా ,లండన్ ల తో పాటు ఇతర దేశాల లో ని పెట్టుబడిదారులు వచ్చి గచ్చిబౌలి, మహేశ్వరం లాంటి ప్రాంతాలలో ఎన్నో కంపెనీలను పెట్టి తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని దీంతో యువతకు ఉపాధి పెరిగే అవకాశాలు కూడా లేక పోలేదని శ్రీనివాస గుప్త అన్నారు.

ముందు చూపు లేని బిజెపి ,కాంగ్రెస్ పార్టీలను నేడు రాష్ట్ర ప్రజానీకం నమ్మే పరిస్థితిలో లేరని బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎందుకు తెలంగాణ రాష్ట్రం లో అమలవుతున్న పథకాల ను ప్రవేశ పెట్టలేక పోతున్నారని బిజెపి చేస్తున్న కపట నాటకాలను తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టు గొమ్మలు కార్యకర్తలు అనుకుంటే సాధించ లేనిది ఏమీ లేదని బిఆర్ఎస్ లో పనిచేస్తున్న ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి మరియు ఇతర పార్టీలకు గట్టి బుద్ధి చెప్పేందుకు సిద్ధం అవ్వాలని. దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ప్రజల సుభిక్షంగా ఉండాలంటే నరేంద్ర మోడీ వద్దు కేసీఆరే ముద్దు అనే నినాదంతో పనిచేద్దామని శ్రీనివాస్ గుప్త బి ఆర్ ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



చిన్నప్పటి నుండే పేదరికం అంటే...

చలించి పోయేవాడు..



గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగిన తాను చిన్నప్పటినుండే పేదరికం అంటే ఏంటో చిన్న తనంలోనే ఆవలించుకుని చలించి పోయేవానని బాల్యంలో మరియు చదువుకునే రోజుల్లో ఎంతోమంది తోటి స్నేహితులు చదవాలని ఆసక్తి ఉన్నప్పటికీ పేదరికం అడ్డు రావడంతో చదువుకు దూరమైన వారు ఉన్నారు నేను కూడా అప్పట్లో నా శక్తి కోలది ఎంతో కొంత సహయం చేసే వాడిని అంతేకాకుండా రైతుల ను కూడా దగ్గరుండి వారి సాధక బాధకాలను, పెళ్లీడుకొచిన ఆడపిల్లల పెళ్లిళ్లు చేయాలంటే ఎన్నో ఇబ్బందులకు గురయ్యే వారిని చూశానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లోనే అనుకునేవాన్ని జీవితంలో ఉన్న త స్థాయికి ఎదిగితే తప్పకుండా పేదల కు తోచిన సహాయ సహకారాలను అందించి ఆదుకోవాలని అనుకున్నాను అని అన్నారు. ఈ నేపథ్యంలో నే తాను ఎంతో కొంత ఆర్థికంగా ఎదగడంతో కుల మత వర్గ భేదాలు లేకుండా మనం సంపాదించిన దానిలోనే 10 నుండి 20% వరకు పేదలకు సహాయం చేయాలని ఉండేదని దీంతో మా కుటుంబ సభ్యులతో చర్చించి అందరి ఏకాభిప్రాయంతో 1996 సంవత్సరంలో ఉప్పల ఫౌండేషన్‌ను స్థాపించామని వివరించారు.



శాసనసభ్యుడిగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టి

అధ్యక్షా అనాలి అనేది నా కోరిక

శాసనసభ్యుడిగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టి అధ్యక్షా అనాలి అనేది నా కోరిక అని శ్రీనివాస గుప్త చెప్పారు. అదేవిధంగా ఆట పాటల లో కూడా చురుకైన పాత్రను పోషిస్తారు వాలీబాల్ ప్లేయర్‌గా గుర్తింపు తెచ్చుకొన్న శ్రీనివాస గుప్తా చదువుకునే రోజుల్లో ఎన్నో ప్రైజులను తీసుకున్నారు. అదే మమకారంతో క్రీడలను ప్రోత్సహిస్తూ అటు తన సొంత జిల్లాలో ఇటు నాగోల్ ప్రాంతాల్లో వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్ల నిర్వహిస్తుంటారు. ఆర్యవైశ్య అసోసియేషన్ ఏ కార్యక్రమాలు చేపట్టినా అన్ని తానై ముందుండి నడిపిస్తూ విజయదంఖా ను మోగిస్తూ ఇటు వైశ్యుల లో అటు సమాజం లో మన్ననలు అందుకుంటున్నారు. రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ ఇచ్చిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా గాంధీజీ, అంబేద్కర్ మహానేతలతో పాటు కేసీఆర్, కేటీఆర్, తన పుట్టిన రోజున మొక్కలు నాటి అవి పెద్దయ్యే వరకు సంరక్షణ బాధ్యత తీసుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం అని చెప్పవచ్చు.






కేసీఆర్ నాయకత్వంలో

ప్రజా సంక్షేమ పథకాలు

సస్యశ్యామలంగా విరాజిల్లుతున్న తెలంగాణ రాష్ట్రం

- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధితోపాటు బీడు భూములు సస్యశ్యామలంగా విరాజిల్లుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు పయనిస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ మరియు ఉ ప్పల ఫౌండేషన్ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి పాలకుల స్వార్థ రాజకీయాల వల్ల తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి నోచుకోక కుంటుబడి వెనుకబడి పోయిందని దీంతో అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాలు వారు చేతినిండా పని లేక ఇతర రాష్ట్రాలకు బతుకు తెరువు కోసం ఉన్న ఊరును ,కన్న తల్లిదండ్రులను, కట్టుకున్న భార్యా పిల్లలను వదిలి వలసలు వెళ్లేవారని అన్నారు. సాగునీటి వనరులు లేక రైతాంగం కేవలం వర్షాధారం, భూగర్భ జలాలపై ఆధారపడి లక్షల కొద్ది అప్పుల తెచ్చి పెట్టుబడులు పెట్టి సేద్యం చేస్తే ఒకవైపు సకాలంలో వర్షాలు కురువక,మరోవైపు భూగర్భ జలాలు అడుగంటి పోవడం దానికి తోడు మెరుగైన విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఎంతో ఆశించి వేసిన పంటలు సరైన దిగుబడులు లేక రైతులకు కడగండ్లే మిగిల్చేవన్నారు. ఈ సీజన్ పోయిన మరో సీజన్లో రెండింటి పంటను తీసుకుందామని ఆశించిన రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేస్తే ,కానీ ఆశించిన రైతాంగానికి అంగట్లో అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని ఉందన్నట్లుగా ఏ సీజన్లోనైనా వేసిన పంటలు సరైన దిగుబడులు రాక, వచ్చిన పంటకు గిట్టుబాటు ధరలు లభించక అప్పులు ఏటా ఏటా పెరిగిపోయి అప్పులు ఊబిలో కూరుకుపోయే వారని శ్రీనివాసగుప్త గుర్తు చేశారు. దీంతో ఎంతో మంది రైతు సోదరులు చేసిన అప్పులు తీర్చలేక వేధింపులకు గురై అవమానాలు



భరించలేక ఆత్మహత్యలకు పాల్పడి ప్రాణాలు కోల్పోయిన వారు ఎందరో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తల ను నమ్ముకొని జీవిస్తున్న కుమ్మరి, కమ్మరి, చేనేత, వడ్రంగి, కంసాలి, సాకలి, మంగలి ఇలా ఎన్నో కులాల వారు మరియు రైతు కూలీలు ఉన్న ఊర్లో పని దొరకక ఏ నగరానికో, పట్టణానికో వలసలు వెళ్లి కుటుంబాలను పోషించుకునే వారని తెలిపారు. సాగునీరు అందించేందుకు నీటి వనరులు ఉన్నప్పటికీ సాగునీటి ప్రాజెక్టులు కట్ట కుండా తెలంగాణ ప్రాంత భూముల ను సస్యశ్యామలం చేయకుండా ఆనాటి పాలకులు నిర్లక్ష్యం చేసి తెలంగాణ సాగుభూముల ను బీడు భూములుగా మార్చారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

దీంతో తెలంగాణ ప్రాంతం అన్ని రంగాలలో వెనకపోడిపోయిందని చెప్పవచ్చునని అన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నాళ్ళు ఈ వెనుకబాటు తనానికి గురికావాలని తనకున్న పదవులను గడ్డి పోచల విసిరేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకునే వారితో పాటు రాజకీయాలకతీతంగా అందర్నీ ఒక తాటిపైకి తెచ్చి కెసిఆర్ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని చేపట్టారు దీంతో అప్పటి కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది.

తెచ్చుకున్న రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చుకోవాలని కలలుగని రాజకీయ క్షేత్రంలో కి వెళ్లిన కేసీఆర్కు తెలంగాణ రాష్ట్ర ప్రజలు అత్యధికంగా అఖండ మెజార్టీతో బ్రహ్మరథం పట్టి అధికారాన్ని ఇచ్చారు. దీంతో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అయింది తెలంగాణ ప్రాంత పరిస్థితులను వెనుకబాటు తనాన్ని ఆవలించుకున్న వ్యక్తిగా ముందు చూపున ఒక మేధావిగా ఆలోచించిన కేసీఆర్ రాష్ట్ర రైతాంగాన్ని కాపాడుకుంటే బాగుంటుందని మంచి ఆలోచనతో రైతన్నకి ఉచితంగా 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా, రైతు అప్పులు లేకుండా సాగు చేసుకోవడానికి తగిన పెట్టుబడిని అందించి ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగా రైతుబంధు పథకాన్ని అమలు పరుస్తూ నాణ్యమైన ఉచిత విద్యుత్ అదించి దేశంలోనే ఎక్కడ లేని విధంగా నిలిచారని అన్నారు. వెంటనే రాష్ట్రంలో సాగునీరు లేక బీడు వారిన లక్షలాది ఎకరాలకు సాగునీటిని అందించాలని సాగునీటి ప్రాజెక్టును కట్టించి నేడు రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా చేసి దేశానికే ఆహారం అందించే రాష్ట్రంగా తీర్చిదిద్దాడని, అంతేకాకుండా రైతులకు రైతుబంధు తో పాటు ఆకాల మరణం సంభవిస్తే కుటుంబానికి ఆర్థి కంగా ఆసరా ఇవ్వాలని ఉద్దేశంతో రైతు బీమా పథకాన్ని కూడా అమలుపరిచి ఎంతో మంది రైతు కుటుంబాలను ఆదుకున్న మహనీయుడని ఉప్పల శ్రీనివాస గుప్త పేర్కొన్నారు. ఆడబిడ్డల పెళ్లిల్లకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి పథకాలను చేపట్టి లక్షలాది మంది ఆడబిడ్డల పెళ్లిల్లకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఒక ఇంటి పెద్దగా నిలిచాడని, అదేవిధంగా ఆసరా పింఛన్లు, వితంతు పింఛన్లు, డబల్ బెడ్రూంలు ఇలా ఎన్నో పథకాలు చేపట్టి అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న ప్రభుత్వం ఉందంటే కేసీఆర్ నాయకత్వం లోని బిఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పవచ్చునని అన్నారు.

రైల్ ఢీ కొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రైల్వే ఢీకొని గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. నాంపల్లి రైల్వే పోలీసులకు ఈనెల మూడో తేదీన అశోక్ అనే వ్యక్తి ఫిర్యాదు ఇచ్చినట్టు చెప్పారు. నాంపల్లి పోలీసులు వివరాల ప్రకారం లింగంపల్లి-హఫీజ్ పేట్ రైల్వేస్టేషన్ల మధ్య గుర్తుతెలియని రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడని తెలిపారు. మృతుడి వయసు సుమారు 60-65 ఏండ్లు ఉంటుందనీ, ఒంటిపై బ్లాక్ బ్రౌన్ కలర్ బనీన్, బ్లాక్ కలర్ ఫుట్వేర్, బ్లూ కలర్ టీ షర్ట్ దుస్తులు ధరించారని పేర్కొన్నారు. గుర్తు తెలియని రైలు ఢీకొని మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రి మార్చురీ తరలించినట్టు తెలిపారు. పూర్తి వివరాలకు 9848816334 కు సంప్రదించాలని సూచించారు.

నగర కమిషనరేట్‌లో ఇద్దరు అధికారులకు పదోన్నతి

- ఏడీజీగా విక్రమ్‌సింగ్, ఐజీపీగా విశ్వప్రసాద్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర పోలీస్ కమిషనరేట్‌లో అదనపు సీపీగా పని చేస్తున్న విక్రమ్‌సింగ్ మాన్‌కు ఏడీజీగా, జాయింట్ సీపీగా పనిబ చేస్తున్న పి.విశ్వప్రసాద్ ఐజీపీగా పదోన్నతులు పొందారు. ఈ సందర్భంగా నగర కమిషనరేట్‌లో ఇద్దరిని సీపీ సీవీ ఆనంద్ ప్రత్యేకంగా అభినందించారు.



హామీలను వెంటనే అమలు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్
- పదో రోజుకు నిమ్స్ కాంట్రాక్టు కార్మికుల రిలే నిరాహార దీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో/బంజారాహిల్స్

నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిమ్స్ ఆస్పత్రి ప్రధాన ద్వారం వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్ష 10వ రోజుకు చేరుకుంది. గురువారం దీక్షలో కూర్చున్న నాయకత్వానికి పూలమాలవేసి భూపాల్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. నిమ్స్ ఆస్పత్రి యాజమాన్యం గతంలో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 17వ తేదీ నుంచి కార్మికులు వివిధ రకాల పద్ధతుల్లో నిరసనలు, పది రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా నిమ్స్ యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమన్నారు. కార్మికులవి గొంతెమ్మ కోరికలు కాదన్నారు. ఇప్పటికైనా నిమ్స్ యాజమాన్యం యూనియన్ నాయకత్వంతో చర్చలు జరపాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం రాతపూర్వకంగా హామీ ఇవ్వాలని కోరారు. నిమ్స్‌లో పని చేస్తున్న కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలనీ, రిటైర్ అయిన కార్మికులకు ఉచితంగా వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతనాల జీవోలు వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. 12 ఏండ్లుగా ఆస్పత్రి జీవో 68ని సవరించకపోవడం వల్ల ఆస్పత్రిలో పని చేస్తున్న కార్మికులు రెండు ఇంక్రిమెంట్లు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులందరూ మేడే పోరాట స్ఫూర్తితో తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం కొనసాగించాలని పిలుపు ఇచ్చారు. నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు ఎం.వెంకటేష్ మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలు నిమ్స్ యాజమాన్యం పరిష్కారం చేయకపోతే సీఐటీయూ అనుబంధ సంఘాలతో పాటు, ఇతరుల మద్దతు కూడగట్టి భారీ ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

పెంచిన ఫీజులను తగ్గించాలని పీహెచ్డీ విద్యార్థుల నిరసన



నవతెలంగాణ-ఓయూ

పెంచి ఫీజులను తగ్గించాలని పీహెచ్‌డీ విద్యార్థులు లా కళాశాల అంబేద్కర్ విగ్రహం ఎదుట కూర్చొని రీసెర్చ్ ఆర్టికల్స్ చదువుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థులు మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీలో నాలుగేండ్ల నిరీక్షణ తర్వాత తమకు అడ్మిషన్లు వచ్చినట్టు తెలిపారు. దేశంలోని ఏ ప్రభుత్వ యూనివర్శిటీలో లేని విధంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లాగా ఐదేండ్లకు మొత్తంగా రూ.6,250 ఉన్న ఫీజును రూ.లక్ష వరకు పెంచినట్టు తెలిపారు. రీయింబర్స్‌మెంట్ అవుతుంది అని యూనివర్సిటీ పాలకులు తమకు అబద్ధాలు చెబుతూ ఈ నిర్ణయాన్ని సమర్థించుకోవడం వాళ్ళ స్థాయికి తగదన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఫీజు పెంచడం వల్ల కొంత మంది విద్యార్థులు ఫీజు చెల్లించలేక అడ్మిషన్లు క్యాన్సల్ చేసుకున్నారని తెలిపారు. దీని గురించి తాము వివరణ కోరితే 80శాతం విద్యార్థులు ఫీజు చెల్లించారనీ, మిగతా 20శాతం గురించి ఆలోచించాల్సిన అవసరం ఏముంది.? వాళ్ళు ఫీజు చెల్లించగలిగితే జాయిన్ అవుతారు.. లేకపోతే అవ్వరు అని సమాధానం చెబుతున్నారని వాపోయారు. ఇది పేద, దళిత వర్గాలకు ఉన్నత విద్యను దూరం చేసే కుట్ర కాదా..? అని ప్రశ్నించారు. పెంచిన ఫీజును కలుపుంటే మెస్ ఫీజు, పరిశోధన ఖర్చులు అన్నీ కలిపి ఒక విద్యార్థికి పరిశోధన పూర్తయ్యే వరకు సగటుగా రూ.6 లక్షలు అవుతుంది తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థి అంత ఖర్చు పెట్టి పరిశోధన చేయగలడా..? అని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఎందుకు విద్యార్థుల కోణం నుంచి ఆలోచించలేకపోతున్నది ప్రశ్నించారు. యూనివర్సిటీ ఫెలోషిప్‌లు ఇస్తున్న యూనివర్సిటీల్లో కూడా లేని విధంగా ఏ ఫెలోషిప్‌లు ఇవ్వకున్నా పరిశోధన చేస్తున్న ఓయూలో ఎందుకు ఫీజు పెంచాల్సి వచ్చిందని ప్రశ్నించారు. స్టూడెంట్ కమ్యూనిటీగా తాము ఈ నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేఖిస్తున్నామనీ, ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు తాము ప్రజాస్వామ్య బద్ధంగా తమ నిరసనను వ్యక్తం చేస్తూనే ఉంటామని చెప్పారు. తెలంగాణ సమాజం, మేధావులు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఓయూలో పరిశోధన కోసం సీట్లు సాధించిన విద్యార్థులకు అనేక సమస్యలు స్వాగతమిస్తున్నాయన్నారు. ఒక్కో ప్రొఫెసర్‌కి 8 మంది, అసోసియేట్ ప్రొఫెసర్‌కి ఆరుగురు, అసిస్టెంట్ ప్రొఫెసర్‌కి నలుగురు పరిశోధక విద్యార్థులను పరిశోధన కోసం కేటాయిస్తారని తెలిపారు. ప్రొఫెసర్‌ల కొరత, రిక్రూట్‌మెంట్ జరగక విద్యార్థుల పరిస్థితి తీవ్ర గందరగోళంగా మారిందన్నారు. దిక్కు తోచని స్థితి లో ప్రయివేటు రీసెర్చ్ సెంటర్‌లకు విద్యార్థులను వీసీ తరలిస్తున్నట్టు చెప్పారు. ప్రయివేటు రీసెర్చ్ సెంటర్‌లో రాటిఫైడ్ కానీ టీచర్ల వద్ద ఎలా పరిశోధనకు అనుమతిస్తారని ప్రశ్నించారు. పీహెచ్డీ చదివే తమ సెమినార్‌లను, పీహెచ్డీ విద్యార్హత లేని కొన్ని కళాశాలల ప్రిన్సిపాల్‌లు ఎలా పర్యవేక్షిస్తారు అని ప్రశ్నిస్తున్నారు. తార డిగ్రీ కళాశాల సంగారెడ్డికి తెలుగు, బేగంపేట గౌట్ కళాశాలకు ఎకనామిక్స్, అరోరా డిగ్రీ కళాశాలకు కెమిస్ట్రీ ఇలా కేటాయించుకుంటూ పోతే అక్కడ ఫీజులు మళ్ళీ చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉందన్నారు. ప్రయివేటు రీసెర్చ్ సెంటర్‌లను ఎత్తివేయాలనీ, ఓయూలోనే పరిశోధక విద్యార్థులకు గైడ్స్ కేటాయించాలనీ, అధికారుల వైఖరితో దళిత బహుజన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే అవకాశముందన్నారు. ఓయూ పరిశోధన కోసం వచ్చే విద్యార్థులకు హాస్టల్ వసతి ఉంటుంది అనే ఆశతో ఉంటే ప్రయివేటు రీసెర్చ్ సెంటర్‌లో ఉండి రీసెర్చ్ చేయాలంటే ఎక్కడ ఉండాలి అని ప్రశ్నించారు. ఇప్పటికే ఫీజుల పెంపుతో సతమతమవుతున్న విద్యార్థులకు మరింత ఆర్థిక భారం తలెత్తే దుస్థితి ఏర్పడిందన్నారు. మంచి పరిశోధనలు జరగాలంటే పీహెచ్‌డీ విద్యార్థులకు మంచి సౌకర్యాలను అందించాల్సిన బాధ్యత ఓయూపై ఉందన్నారు. నేడు పరిశోధన చేసే విద్యార్థికి కనీస హాస్టల్ వసతి కల్పించడం లేదన్నారు. అడ్మిషన్ ఫీజు చెల్లించడానికి మూడు రోజుల కాల వ్యవధి ఇచ్చారు కానీ ఓయూలో జాయిన్ అయి 50 రోజులు అవుతున్నా తినడానికి తిండి లేక, పడుకోవడానికి చోటు లేక, హాస్టల్ వసతి లేక, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే పెంచిన పీహెచ్‌డీ ఫీజు తగ్గించి, రీసర్చ్ సెంటర్ల నిర్ణయం వెనక్కి తీసుకుని విద్యార్థికి హాస్టల్, సూపర్వైజర్ లేకపోతే పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని పరిశోధకు విద్యార్థులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ రీసర్చ్ స్కాలర్ నెల్లి సత్య, ఫిలాసఫీ రీసర్చ్ స్కాలర్ ఆజాద్, తెలుగు రీసర్చ్ స్కాలర్ బొడ్డుపల్లి అఖిల్, స్వరాజ్, మధు, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ రీసెర్చ్ స్కాలర్ మహేష్, కిరణ్ ఎకనామిక్స్ రీసర్చ్ స్కాలర్ వెంకట్, శ్రీ వాస్తవ సోషియాలజీ రిసర్చ్ స్కాలర్ గోవర్ధన్, రవి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందితో సమానంగా వేతనమివ్వాలి



- ఈఎస్ఐ అధికారులు నిర్లక్ష్యం వీడాలి
- 17 నుంచి నిరవధిక సమ్మె
- ఎండీ యూసుఫ్, ఎం.నర్సింహ్మా

నవతెలంగాణ-అడిక్‌మెట్/బేగంపేట

ఈఎస్ఐ డైరెక్టర్, అధికారుల నిర్లక్ష్యం వల్ల నర్సింగ్ సిబ్బందికి జీతాలు పెరగకుండా ఉన్నాయనీ, ఔట్ సోర్సింగ్ నర్సింగ్ స్టాఫ్ జీతాలు రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందితో సమానంగా పెంచాలి అనీ, ఈనెల 17వ తేదీ నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తామని తెలంగాణ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఈఎస్ఐ వింగ్ (ఏఐటియుసి) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ.యూసుఫ్, ఎం.నరసింహ తెలిపారు. గురువారం ఈఎస్ఐ అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో ముషీరాబాద్ ఈఎస్ఐ డైరెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించి అసిసెంట్ డైరెక్టర్ బాలాజీకి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 ఏండ్లుగా ఈఎస్ఐ డైరెక్టర్ పరిధిలోని నాచారం, ఆర్సీపురం, జీడిమెట్ల, వరంగల్ జేడీ, హైదరాబాద్ జేడీ పరిధిలో దాదాపు 300 మంది నర్సింగ్ సిబ్బంది అవుట్ సోర్సింగ్ పద్ధతిన పని చేస్తున్నట్టు తెలిపారు. ఏండ్లుగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం అవుట్ సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి జీతాలు పెంచుతూ వచ్చారని కానీ, ప్రస్తుత పీఆర్సీ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి రూ.32 వేలా 368 ఇస్తుండగా ఈఎస్ఐ డైరెక్టరేట్ పరిధిలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి మాత్రం రూ.22,750 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. రెండేండ్లుగా అధికారుల చుట్టూ కాళ్ల అరిగేలా తిరుగుతున్నప్పటికీ ఈఎస్ఐకి పూర్తిస్థాయి డైరెక్టర్ లేకపోవడంతో పై స్థాయి నుంచి, కింది స్థాయి నుంచి వచ్చే ఫైల్స్‌ను పంపకుండా సిబ్బంది జీతాల పెంపుదలను అమలు చేయకుండా నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి 35 క్యాజువల్ లీవులు అమలు చేస్తుంటే ఈఎస్ఐ పరిధిలో మాత్రం కేవలం 23 క్యాజువల్ లీవులు మాత్రమే అమలు చేస్తున్నారనీ, అధికారులను ఎన్ని పర్యాయాలు అడిగినా తమ గోడును పట్టించుకోకపోవడం వల్లనే సమ్మెకు వెళ్లనున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ జీవో విడుదల చేసి రెండేండ్లు అవుతున్నప్పటికీ అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలనీ, సిబ్బందికి రెండేండ్ల ఏరియర్స్‌తో కూడిన జీతాల పెంపుదలను అమలు చేయాలనీ, అప్పటివరకు నిరవధిక సమ్మె నిర్వహించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వెంకటరాజ్యం, హైదరాబాద్ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, నర్సింగ్ సిబ్బంది నాగమణి, మేరీ, సుమలత, కల్యాణి, మంగమ్మ, స్వాతి, మహేశ్వరి, సుహాసిని, కవిత, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్‌నగర్ ట్రాఫిక్ హెూంగార్డుపై దాడి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మద్యం సేవించి ఎస్సార్‌నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద డ్యూటీ చేస్తున్న ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ హెూంగార్డ్ ఏవీ కృష్ణారెడ్డిపై దాడికి పాల్పడ్డారు. ఎస్సార్‌నగర్ సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం 6 గంటలకు ఎస్ఆర్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద హెూంగార్డు ఏవి కృష్ణారెడ్డి డ్యూటీలో ఉన్నాడు. ఆ సమయంలో అటుగా వచ్చిన కారులో నరేష్ అనే వ్యక్తి కారు ఆపి కారులో ఉన్న మహిళను కాలుతో తన్నుచుండగా హెూంగార్డు ఆమెను కాపాడాలని అడ్డుగా వెళ్ళాడు. మద్యం సేవించి ఉన్న వ్యక్తి హెూంగార్డు తలపై, చెంపలపై బలంగా కొట్టగా కింద పడిపోయాడు. ఆ తర్వాత కూడా కింద పడిన హెూంగార్డుపై దాడి చేస్తుండగా స్థానికులు అడ్డుకుని సమీపంలో ఉన్న పోలీసులకు చెప్పారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు అతన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించగా, పోలీసు అధికారులపై కూడా తిరగబడి, ఇష్టానుసారంగా బూతులు తిట్టే మీ అందరిని చంపేస్తా అని బహిరంగంగా కేకలు వేస్తూ తిట్టారు. దాడి చేసిన వ్యక్తి బోడుప్పల్‌లో ఉంటూ, బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్ వద్దకు బంధువులతో కలిసి దావత్‌కు వచ్చినట్టుగా నిర్ధారించుకున్నారు. గురువారం అతనిపై ఐపిసి 332 సెక్షన్ కింద కేసు బుక్ చేసి రిమాండ్‌కు తరలించారు. అతనికి 14 రోజుల రిమాండ్ విధించారు.

హైదరాబాద్‌లో బోర్జో సేవలు



నవతెలంగాణ-అంబర్‌పేట

సేమ్ డే డెలివరీ సర్వీస్ అయిన బోర్జో, హైదరాబాద్‌లో తన సేవలను విస్తృతంగా బలోపేతం చేయడానికి, నగరంలోని చిన్న చిన్న, మధ్య తరహా సంస్థలు, డీటుసీ బ్రాండులు, హై లోక్ విభాగాలపై దృష్టి పెట్టేందుకు తన ప్రణాళికను ప్రకటించింది. 'హైదరాబాద్ బోర్జోకు వ్యూహాత్మక మార్కెట్. అది దక్షిణ భారతదేశంలో తన ఉనికిని బలోపేతం చేయాలని చూస్తుంది. హైదరాబాద్‌లో కార్యకలాపాలను విపరీతంగా పెంచడానికి మా పెట్టుబడులను పెంచుతాం. మేం హైదరాబాద్‌లో అపారమైన సామర్థ్యాన్ని చూస్తున్నాం. దక్షిణ భారతదేశానికి మా గేట్ ఈ నగరం. ఇక్కడి డెలివరీ సేవల్లో చివరి మైలు అంతరాన్ని తగ్గించడం, మా బీ టు బీ, హైపర్-లోక్ కస్టమర్లకు తిరుగులేని డెలివరీ అనుభవాన్ని అందించడం మా లక్ష్యం. హైదరాబాద్‌లో మా సేవలను బలోపేతం చేయడం మా ఆశయం' అని బోర్జో ఇండియా జనరల్ మేనేజర్ యూసీన్ పాన్‌ఫిలోవ్ తెలిపారు.



దేశ రాజధాని ఢిల్లీ వసంత్ విహార్‌లోని బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి మంత్రి కేటీఆర్‌తో కలిసి పాల్గొన్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశిష్ కుమార్ యాదవ్, తదితరులు.
నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

20 మందిపై కేసు నమోదు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మందిపై జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ వివరాల ప్రకారం నాంపల్లి 8వ మెట్రోపాలిటన్ కోర్టులో హాజర్చగా 18 మందికి ఒక్కొక్కరికి రూ.2,100 చొప్పున జరిమానా విధించారు. ఇద్దరికీ రెండు రోజుల జైలు, రూ.2,100 జరిమానా విధించి జైలుకు పంపారు. మొత్తం రూ.42 వేల జరిమానా వసూలు చేశారు.

కట్టుబాట్లు ప్రకటించిన గాబుల్ ఇండియా

నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రొక్టర్ అండ్ గాబుల్ ఇండియా తన నాలుగో వార్షికోత్సవ ఈక్వాలిటీ అండ్ ఇన్‌క్లూజన్ సమ్మిట్ 2023లో దేశవ్యాప్తంగా సమానత్వం, చేకూర్పుని పెంపొందించే లక్ష్యంతో కొత్త కట్టుబాట్లను ప్రకటించింది. సమానత్వం, చేరికపై సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను, లింగ సాధికారత, ప్రకటనలు, మీడియాలో చేకూర్పును పునర్నిర్వచించడం వంటి సమస్యలపై వివిధ వాటాదారులు కలిసి పురోగతిని ఎలా వేగవంతం చేయగలదో ఈ ఈవెంట్ విశిష్ట సామాజిక కార్యకర్తలు, వ్యక్తులను సమావేశపర్చింది.

ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంపూర్ణమైన జీవితాన్ని ఆస్వాదించాలని ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్ ఆకాంక్షించారు. గౌలిగూడలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్ద అంబర్‌పేటలో వాసవీమాత ఆలయానికి బయలుదేరి వెళ్లారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకయ్యగుప్తా, ప్రధాన కార్యదర్శి నారాయణ రాజే శ్వర్ గుప్తా ఆహ్వానం మేరకు ఆలయ ధ్వజ స్తంభ శంకుస్థాపన పనులు ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆడబిడ్డల మన్ కీ బాత్ వినండి

నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రధాని మోడీ ఆడబిడ్డల మన్ కీ బాత్ వినాలని మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ తెలంగాణ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్‌కు వెళ్లి అక్కడ ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్లు సాక్షి మాలిక్, వినేశ్ ఫొగట్‌లకు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి పతకాలు తీసుకొచ్చి మనందరికీ గర్వకారణంగా నిలిచిన రెజ్లర్లు ఇలా రోడ్డు మీద ఆందోళన చేయాల్సి రావడం సరికాదన్నారు. బ్రిజ్ భూషణ్ సింగ్ పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒలింపిక్స్‌లో దేశానికి ఖ్యాతి తెచ్చినప్పుడు సంబరాలు చేసుకున్నామనీ, ఇప్పుడు వాళ్ల న్యాయం కోసం పోరాడుతుంటే తప్పకుండా అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

లింగాయత్‌ల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

లింగాయత్‌ల సమస్యలను పరిష్కరించాలలని తెలంగాణ లింగాయత్ సమన్వయ సమితి కన్వీనర్ శంకరప్ప పాటిల్, బసవ కప మాసపత్రికి ప్రకాశకులు కల్వ మల్లిఖార్జునప్ప అన్నారు. జూన్ 4న ఛలో హైదరాబాద్ లింగాయత్ మహా ర్యాలీని చేపట్టేందుకు గురువారం జియాగూడలోని బసవ మండపంలో ఛలో హైదరాబాద్ లింగాయత్ మహార్యాలీ బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లింగాయత్ సమాజంకు సదుపాయాన్ని కల్పించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఇటీవల పార్లమెంట్‌లో సైతం బసవేశ్వరుడు బోధనలు చేసినవి ఆచరించాలని చెప్పడం హర్షణీయమన్నారు. కేంద్రప్రభుత్వం వెంటనే లింగాయత్‌లను ఓబీసీలోకి చేర్చాలన్నారు. బసవేశ్వరుడి వచన సాహిత్యాన్ని పాఠ్యాంశాలుగా ప్రచురించాలన్నారు. హైదరాబాద్‌లో 150 అడుగుల బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ, బసవ లింగాయత్, వీర శైవ లింగాయత్‌ల ఫైనాన్స్ కార్పొరేషను ఏర్పాటు చేసి రూ.లక్ష కోట్లు కేటాయించాలన్నారు. దళిత బంధును లింగాయత్ బంధు పథకంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద లింగాయత్ సమాజానికి అందజేయాలన్నారు. రాజకీయంగా అన్ని పార్టీలు గుర్తించి రాబోయే ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని కోరారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జూన్ 4న ఉదయం 10 గంటలకు నిర్వహించే ఛలో హైదరాబాద్ లింగాయత్ మహార్యాలీకి సుమారు రాష్ట్రంలోని 25 సంఘాల ప్రజలు విశేషంగా హాజరవుతున్నారన్నారు. కర్ణాటక, తెలంగాణ, ఏపీలకు చెందిన పీఠాధిపతులు లింగాయత్ సమాజ్ ప్రతినిధులు దాదాపు 5 లక్షల వరకు హాజరవుతున్నట్టు తెలిపారు. బసవ మండప పీఠాధిపతి అనిమిషానందస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దినేష్ పాటిల్, విజయ్కుమార్ పట్నే, అనిల్కుమార్ పాటీల్, ప్రభాకరప్ప, నాగరాజ్ కాల్సే, ఐ.మధు, యశ్వంత్రెవు పాటీల్, శ్రీదేవి పాటీల్, సంజీవ్ పాటీల్, రాజ్యశ్రీ, సునిత కాల్సే తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు అవినీతిపరుల వివరాలను బహిర్గతం చేయాలి



నవతెలంగాణ-బంజారాహిల్స్

దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల వివరాలను బయట పెట్టాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మహాజన సోషలిస్టు పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండ్రపల్లి శివకుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పంజాగుట్ట సర్కిల్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ బుషిపాక గణేష్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టాను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 2 నుండి 9వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయనీ, 10న అన్ని కలెక్టరేట్ల ఎదుట వేలాది మందితో మహాధర్నా చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కో-కన్వీనర్ నరసింహారావు మాదిగ, జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇన్‌చార్జి మునరాతి రామకృష్ణ మాదిగ, నియోజవర్గ కో-ఇన్‌చార్జిలు బొలిగిద్ద కుమార్ మాదిగ, రామ్ కుమార్ మాదిగ, పల్లె నర్సింగరావు మాదిగ, సనత్ నగర్ ఇన్‌చార్జి వాసుదేవ్ మాదిగ, జూబ్లీహిల్స్ డివిజన్ నాయకులు శామ్సన్, కొమ్ము విజయ్ మాదిగ, లక్ష్మణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ-ధూల్‌పేట్

పాతబస్తీ మిస్రీగంజ్ సూఫీ మంజిల్లో సుల్తానుల్ వయజీన్ హజ్రత్ సూఫీ షా, ముహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ఖాద్రి, చిస్తే రాజ్ అలైరహ్మా 88వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మిస్రీగం జ్లోని సూఫీ మంజిల్లో ఏప్రిల్ 29న ప్రారంభమైన ఉర్స్ ఏ షరీఫ్ గురువారం ముగిశాయి. 29న గుసుల్ ఏ షరీఫ్, ఫాతిహా, దువా 30న సంధల్ ఊరేగింపు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అనంతరం జరిగిన రెండు రోజుల ఉత్సవాల్లో ముస్లిం పెద్దలు, స్కాలర్స్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలతో ఉర్సు ఉత్సవాలు ముగిశాయి. ఉత్సవాల్లో ముస్లిం ప్రముఖులు మౌలానా అజ్మీర్ షరీఫ్ దర్గా ప్రముఖుడు హజ్రత్ సయ్యద్ ఖాజా గయాసుద్దీన్ ఛెస్ట్ అజ్మీరీ, మౌలానా ముజఫర్ అలీ సూఫీ, మౌలానా సూఫీ అబ్దుల్ ఖాదర్ సాని, మౌలాన జుబేర్ సూఫీ, మౌలానా సయ్యద్ తస్వీర్ పాషా, మౌలానా సయ్యద్ షా అబ్దుల్ రవూఫ్ హుసేని, మౌలనా హాఫిజ్ ఖాజా మొయినుద్దీన్ సూఫీ తబ్రేజ్ పాషా, సూఫీ అబ్దుల్ రాఫె తదితరులు పాల్గొన్నారు.



త్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ వద్దు

- ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్‌రాజు



నవతెలంగాణ-సిటీబ్యూరో

త్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ వద్దనీ, ప్రతి ఒక్క వాహనదారులు నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్‌రాజు తెలిపారు. గురువారం సికింద్రాబాద్‌లోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కో-ఆపరేటీవ్ కార్యాలయంతోపాటు బంజారాహిల్స్‌లో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. స్టాప్‌లైన్ ముందే వాహనాలు నిలుపాలన్నారు. రాంగ్‌రూట్‌లో వాహనాలు నడుపొద్దన్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయడం మంచిది కాదన్నారు. పాదాచారులు జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటాలని సూచించారు. అధిక సంఖ్యలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతోనే రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.

'దళితబంధు' అవినీతిపై కండ్లకు గంతలతో నిరసన



నవతెలంగాణ-ఓయూ

దళితబంధు లబ్దిదారుల నుంచి లంచాలు తీసుకుని అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలోని "లా" కళాశాల ప్రాంగణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కండ్లకు గంతలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లా కళాశాల డీన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, సోమ శేఖర్ మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ మాట్లాడుతూ దళిత బంధులో లంచాలు తీసుకుని అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పేర్లు ఇంకా బయటపెట్టకుండా వారిపై చర్యలు తీసుకోకుండా, వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా దళితులను మోసం చేస్తున్న దళిత ద్రోహి కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఒక్కొక్క లబ్దిదారు నుండి రూ.2 నుంచి 3 లక్షలు తీసుకున్న ఘటనలు వివిధ నియోజకవర్గాల్లో బయటకు వస్తున్నా. ఆ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేటు అన్నారు. దళిత బంధు అవినీతి అంశాన్ని హైకోర్టు సుమోటోగా తీసుకోవాలనీ, గవర్నర్ అవినీతి ఎమ్మెల్యేల చిట్టా తెప్పించుకుని వారిపై చర్యలకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. అవినీతి ఎమ్మెల్యేలను శిక్షించేంత వరకు మందకృష్ణ మాదిగ పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక నిరసనలు కొనసాగుతాయనీ, ఈనెల 10న జిల్లా కలెక్టరేట్ల ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. నిరసనలో ఎంఎస్ ఎఫ్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ జనపాల మహేష్, అజయ్, సూరారం శ్రీను, వంశీ, కృష్ణ, యాదగిరి పాల్గొన్నారు.

తొమ్మిదేండ్ల పాలనలో ఎలాంటి మతకల్లోలాలు లేవు

- పేదలకు సాయం చేయడమే లక్ష్యం.. పేదలే ఆత్మబంధువు
- రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి టి.హరీష్ రావు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో ఎలాంటి మతకల్లోలాలు, దాడులు జరగలేదని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి టి.హరీష్ రావు అన్నారు. ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం బషీర్‌బాగ్, ఎల్బీ స్టేడియంలో పెద్ద ఎత్తున జరిగిన 6వ 'నేషనల్ ప్రేయర్ డే-2023 వేడుకల్లో మంత్రి మాట్లాడారు. పేదలకు సహాయం చేయడమే తమ లక్ష్యమనీ, పేదలే తమ మతం, కులం అనీ, పేదలే తమ ఆత్మ బంధువులు అన్నారు. రాష్ట్ర ప్రజలు బాగుండాలని సీఎం కేసీఆర్ కోరుకుంటున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో పండుగల గురించి పట్టించుకోలేదనీ, కేసీర్ బతుకమ్మ, దసరా, రంజాన్, క్రిస్టమస్ పండుగలను సమానంగా చూసి అన్ని మతాలను గౌరవించారనీ, కొత్త బట్టలు బహూకరించారని తెలిపారు. ఉప్పల్ భగాయత్‌లో క్రిస్టియన్లకు రూ.కోట్లతో ఆత్మ గౌరవ భవనం నిర్మిస్తున్నారనీ, పేద విద్యార్థులు విదేశాల్లో చదవుకోవడానికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నారనీ, దేశం, తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్ బాగుండాలని పాస్టర్లు, క్రైస్తవులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నూతనంగా నిర్మించిన సచివాలయంలో చర్చి నిర్మించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. క్రైస్తవులకు కేసీఆర్ ఏడాదికి నాలుగు పండుగల సెలవులు కేటాయించారనీ, రెండు రోజులు క్రిస్టమస్‌కు, ఒక రోజు గుడ్ ఫ్రైడే, జనవరి 1వ తేదీన ఇచ్చారని వివరించారు. దేశం, రాష్ట్రం, కేసీఆర్ బాగుండాలని దేశం నలుమూలల నుంచి వచ్చిన పాస్టర్లు, రెవరెండ్స్, ఫాదర్స్, బిషప్‌లు, నేడు పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించారని తెలిపారు. ఆరేండ్లుగా తమ సంస్థ ప్రార్థనలు చేపడుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ పాల్ తంగప్ప, కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి మోహన్ బాబు, ప్రతినిధులు జోనాథన్, టిఎస్.కుమార్, విద్యాసాగర్, యేసురాజు, యేసుపాల్, ప్రముఖ పాస్టర్ రాజ్ ప్రకాష్ పాల్, ప్రముఖ బంజారా గాయకుడు శ్రీనివాస్ నాయక్, పద్మారావు, జాన్ వెస్లీ, బ్రదర్ శ్యాం అబ్రహాం, తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో ప్రారంభమైన మింగ్స్ కోర్ట్

- 25వ వార్షికోత్సవాన్ని వేడుక చేస్తోన్న ఓహ్రీస్ గ్రూప్



నవతెలంగాణ-బేగంపేట్

భారతదేశంలో ప్రతిష్టాత్మక రెస్టారెంట్ లైన్లలో ఒకటైన కర్రీస్, తమ అద్భుతమైన చైనీస్ ఫైన్ డైనింగ్ రెస్టారెంట్ మింగ్స్ కోర్ట్ 25వ వార్షికోత్సవాన్ని తమ 3వ ఔట్లెట్ సికింద్రాబాద్‌లో బసేరా వద్ద ప్రారంభించడం ద్వారా వేడుక చేసుకుంటుంది. ఈ రెస్టారెంట్ అసాధారణ కల్గిన అనుభవాలు మరియు వాతావరణంతో చవులూరించే సెన్సేషనల్ రుచులను అందించే నూతన మెనూ అందిస్తుంది. ఓహ్రీస్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అమర్ ఓహ్రి మాట్లాడుతూ "కలినరీ పరిశ్రమలో సుప్రసిద్ధమైనది మింగ్స్ కోర్ట్ దీని తాజా గమ్యస్థానం సికింద్రాబాద్. ఈ మింగ్స్ కోర్ట్ అద్భుతమైన చైనీస్ డెకార్ కలిగి ఉంటుంది. దీనిలో హ్యాండ్ ప్రింటెడ్ మ్యురల్స్, లాంతర్లు ఉండటం వల్ల చక్కటి చైనీస్ సన్నిహిత భోజన అనుభవాలూ పొందవచ్చు.

బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే..

నవతెలంగాణ-కాప్రా



ఢిల్లీ వసంత విహార్ లో నిర్మాణం పూర్తి చేసుకున్న బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతులు మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి , కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులతో కలిసి ఢిల్లీ బయల్దేరారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, పాన్నాల దేవేందర్ రెడ్డి సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, లేతకుల రఘుపతి, కాసం మహిపాల్ రెడ్డి, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, పల్ల కిరణ్ కుమార్ రెడ్డి, మేకల ముత్యం రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, శీతల విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కార్పోరేట్ కనుసంధానంలో మోడీ ప్రభుత్వం

- సీపీఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ
- ఇంటింటికి సీపీఐ పాదయాత్ర

నవతెలంగాణ-నేరేడ్‌మెట్/మల్కాజ్‌గిరి

కార్పోరేట్ కనుసంధానంల్లోనే నేడు నరేంద్రమోడీ ప్రభుత్వం పనిచేస్తూ, పరిపాలనను దిగజారుస్తు ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని సీపీఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ విమర్శించారు. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్, ఈస్ట్ ఆనంద్ బాగ్, ఆర్.టి.సి కాలనీ, భరత్ నగర్, వినాయక్ నగర్, వాజ్ పేయ్ నగర్ నగర్, నేరేడ్‌మెట్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి సీపీఐ పాదయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆనందబాగ్ చౌరస్తాలో జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందు పరిచిన సార్వభౌమత్వ విధ్వంసానికి మోడీ ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాడు 5 ప్రభుత్వ రంగ సంస్థలు, 400 ప్రభుత్వ సంస్థలను నిర్మించుకొని స్వాలంభన దిశగా అడుగులు వేస్తే మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ కాలంలో ప్రారంభించబడిన ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రయివేటీకరణల తలుపులు పూర్తిగా తెరువబడ్డాయన్నారు. దేశంలో



లాభాలతో నడిచే బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపనీలు, ఉక్కు, బొగ్గు, రైల్వే, విమానాశ్రయం, ఆయిల్ కంపెనీలు, నౌకాశ్రయం, రక్షణ రంగంతో పాటు అన్ని రంగాలను ప్రయివేటీకరణ చేసేలా చట్టాలు చేయబడ్డాయని విమర్శించారు. నిరం కుశ, ఫాసిస్టు విధానాలను, నిరంకుశ హిట్లర్ తరహా పాలనను అందిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని 2024 ఎన్నికల్లో ఓడించి వామపక్ష, ప్రగతిశీల, లౌకిక, ప్రజాస్వామిక శక్తులతో కూడిన ప్రభు త్వాన్ని అధికారంలోకి తీసుకరావడానికి కృషి చేస్తుందని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యాదర్శివర్గ సభ్యులు ఎన్ బాలమల్లేశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీలను సంపూర్ణంగా నెరవేర్చలేదని విమర్శించారు. పేదలకు ఇండ్ల స్థలాలు,డబుల్ బెడ్‌రూం ఇవ్వడంలేదని, బిల్డర్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములను కబ్జాచేసి అమ్ముకుంటుంటే రెవిన్యూ అధికారులు చూసి, చూడనట్లు వ్యవహరిస్తున్నరని అన్నారు. పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటే రెవిన్యూ, పోలీసు అధికారులు భుటాభుట్టిన తొలగిస్తున్నరని అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కార్యదర్శి డిజి సాయిలు గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు పిఎస్ దశరథ, రొయ్యల క్రిష్ణమూర్తి, రచ్చ కిషన్, మల్కా జ్‌గిరి మండల కార్యదర్శి టి. యాదయ్య గౌడ్, అల్వాల్ మండల కార్యదర్శి మహదేవ్, అల్వాల్ మండల కార్యదర్శి సహ దేవ్,సన్మాన్‌బేట్, సీసీఐ నాయకులుయాదగిరి, దర్శనం యాదగిరి, కాసర్ల నాగరాజ్, అశోక్, రొయ్యల గిరిజ, స్వరూప, రాజేశ్వరి, ప్రమీల, మాధవి, మహాలక్ష్మీ, రాములు, వెంకటరమణ, అజీజ్, సుజాత, చిలుముల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

కళాకారులు చిరస్మరణీయులు

- ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కొలకలూరి



నవతెలంగాణ-కల్చరల్

కళాకారులకు జన్మ దినం మాత్రమే ఉంటాయని వారి కళల వల్ల చిరస్మరణీయంగా సమాజం లో నిలిచి ఉంటారని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. శ్రుతి లయ ఆర్ట్స్ అకాడమీ, ఆర్.ఆర్.ఫౌండేషన్ సంయుక్త నిర్వహణ లో యువ కళా వాహిణి సాంస్కృతిక సంస్థ స్థాపకుడు వై.కె. నాగేశ్వరరావు, ప్రముఖ గాయకుడు వెంకట రావు ల సంస్మరణ కార్యక్రమం శ్రీ త్యాగరాయ గాన సభ లో గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆచార్య ఇనాక్ పాల్గొని వై.కె.నాగేశ్వరరావు సంస్థ స్థాపించి ఎందరో కళాకారులను ప్రోత్సాహించారని, ఆయన గొప్ప రంగస్థల నటుడు అని వివరించారు. వై.కె. శ్రమ శక్తి పురస్కరాలు ఆనంద రాజుకు, శ్రీనివాస్ రెడ్డి కి,సతీష్ గౌడ్ కు వెంకట రావు పురస్కరాలు సుభాష్, సీతా రామయ్య, బాల కామేశ్వర రావు తదితరులకు బహుకరించారు. విదేశాంధ్రుడు డాక్టర్ జగదీష్ యల మంచి లికి ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డ్ తో అతిథులు సత్కరించారు. సాహితీవేత్త వోలేటి పార్వతీశం అధ్యక్షత వహించిన సభ లో వంశీ రామ రాజు,రఫీ,లంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. సంస్థ కార్యదర్శి అమని నిర్వహణ లో గాయనీ గాయకులు పలు సినీ గీతలతో ఆకట్టుకున్నారు

'ఆత్మ విశ్వాసంతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు'

నవతెలంగాణ-కల్చరల్



ఎంచుకున్న రంగంలో విమర్శలను స్వీకరిస్తూ ఆత్మ విశ్వాసం తో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ రసమయి నిర్వహణలో వై.నందిని అన్న మాచార్య సంకీర్తన గానం చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో జస్టిస్ చంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నందిని మొదటి తొలి సారి గాన గోష్టి చేసినా ఎట్టి బెరుకు లేకుండా శృతిపక్యంగా ఆలపించారని అభినందించారు. అధ్యక్షత వహించిన నేటి నిజం సంపాదకుడు బైస దేవదాసు మాట్లాడుతూ అన్నమయ్య కీర్తనల్లో సాహిత్యం ఎక్కువని వాటిని భావ ప్రధానంగా నందిని ఆల పించారని ప్రశంసించారు. డాక్టర్ ఎమ్.కె.రాము స్వాగతం పలుకుతూ సంగీతం గొప్ప వైద్యుడు విన్నా అభ్యసించినా ఎన్నో రుగ్మతలు పోతాయని వివ రించారు నందిని శృతి లాయ తాల బంధురంగా గానం చేసిందని అన్నారు. తండ్రి శ్రీనివాస్ యాదవ్ డాక్టర్ సుధేర్ సభలో పాల్గొన్నారు.

నాలలో పడి మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ఆర్థిక సాయం

- కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్



నవతెలంగాణ-బేగంపేట్

జిహెచ్ఎంసి నిర్లక్ష్యం కారణంగా ఇటీవల కళాసి గూడ నాలాలో పడి మతి చెందిన మౌనిక కుటుంబానికి రాంగోపాల్ పెట్ డివిజన్ భాజపా కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ తమ సొంత నిధుల ద్వారా 51 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి వారికి ఆసరాగా నిలిచారు.. చిన్నారి మతితో తీవ్ర విషాదంలో ఉన్న వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపే ప్రయత్నం చేసి వారికి అన్నివేళలా వెన్నుదన్నుగా ఉంటూ ఆదుకుంటామని స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ హామీ ఇచ్చారు.. మౌనిక మతి విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, జిహెచ్ఎంసి అధికారుల అలసత్వం బట్ట బయలు అయిందని అన్నారు.. ప్రభుత్వం నష్టపరిహారం కింద ప్రజా సొమ్మును మౌనిక కుటుంబానికి ఆర్థిక సహాయం చేసినప్పటికీ ప్రజాధనాన్ని తమ సొంత నిధుల లాగా భావించడం సిగ్గుచేటని అన్నారు.. ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలి అయిన మౌనిక కు వారి కుటుంబానికి అన్నివేళలా వారి వెంటే ఉంటూ ముందు వరుసలో నిలబడి వారికి చేయూత అందిస్తూ కుటుంబాన్ని ఓదారుస్తూ తమ వంతు సహాయం అందించామని స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ అన్నారు.. మౌనిక మృతి బాధాకరమైనప్పటికీ వారి కుటుంబం పడుతున్న వేదనను పంచుకుంటూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి నష్టపరిహారం అందించే విధంగా కృషి చేస్తానాని తెలిపారు..

ఖానాజిగూడలో కారు బీభత్సం



- ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ -నేరేడ్ మెట్

అల్వాల్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఖానాజిగూడ టర్నింగ్ దగ్గర ఓ కారు బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి ఓ కారు డ్రైవరు (కార్ నంబర్ టీఎస్ 07 సీఎం టీఆర్ 8037) అతి వేగంగా, అజాగ్రత్తగా కారు నడుపుతూ ఖానాజిగూడ టర్నింగ్ దగ్గర రాసపురం రాజు (30)అనే మోటార్ సైకిలిస్ట్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలపాలై రక్త స్రావం జరిగింది. బాధితుడిని వైద్య చికిత్స కోసం హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. అంతే కాకుండా అదే కారు, మరొక మోటార్ సైకిల్‌ను కూడా ఢీకొంది. దాంతో మరో వ్యక్తికి గాయాలయ్యాయి. అలాగే కారు పక్కనున్న కరెంట్ పోల్, టిఫిన్ సెంటర్, చెరుకు బండిని ఢీ కొట్టగా అవి కూడా డామేజ్ అయ్యాయి. అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హెూం మంత్రితో కలిసి ఢిల్లీ బయల్దేరిన రామ్మోహన్

నవతెలంగాణ-కాప్రా



భారత రాష్ట్ర సమితి కేంద్ర కార్యాలయం ఢిల్లీ నడిబొడ్డున బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగగా.. ఈ కార్యక్రమానికి హెూం శాఖ మంత్రి మహమూద్ అలీతో కలిసి ఢిల్లీ ప్రయాణమైన నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్.



శ్రీ కష్ణ కన్వెన్షన్ చర్లపల్లి లో జరిగిన జనార్ధన్ కుమార్తె రితిక - వినోద్ కుమార్ వివాహానికి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలుతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి .

నవతెలంగాణ-కాప్రా

బండ చెరువును పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-మల్కాజ్‌గిరి

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లోని బండచెరువును గురువారం అధికారులు పరిశీలించారు. స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి హన్మంతారావు ఆదేశాల మేరకు కార్పొరేటర్ వై. ప్రేమ్‌కుమార్, రాజ్యలక్ష్మీ జోనల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి బండ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చేరువులో పూడిక పోరుకపోయి గుర్రపు డెక్క ఆకు పెరుగడంతో దోమలు చేరి కాలనీ వాసులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. చెరువుల్లో ఉన్న గుర్రపు డెక్క ఆకు తొలగించాలి, చెరువును డిసిల్టింగ్ చేయాలని, చెరువు చుట్టు పెన్సింగ్ ఏర్పాటు చేసి సుందరీకరణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసి రాజు, ఈఈ లక్ష్మన్,



ప్రాజెక్ట్ సిఈ సురేష్, ఎస్ఈ ఆనంద్, డిఈ పవన్,ఏఈ పృధ్వీ, ఎసిపి గజానంద్, డిఈ మహేష్, లౌక్య, ఏఈలు సత్యలక్ష్మి, శ్రీకాంత్‌బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు, బీజేపీ నాయకులు ఓం ప్రకాశ్,సాయి, సురేష్, శ్రీకాంత్, నరేష్, వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు పెంటయ్య, విజయకుమార్, రమేష్, యాదగిరి, బాబుసింగ్, ఉమేష్‌సింగ్, ఆగమయ్య, రామ్మోహన్ పాల్గొన్నారు.

రూ.4.79 కోట్లతో ప్రధాన రహదారి పనులు

- మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్ నగర్



సర్వాంగ సుందరంగా జవహర్ నగర్ కార్పొరేషన్ మారుతుందని.. మంత్రి మల్లారెడ్డి ఎప్పుడూ జవహర్ నగర్ తన గుండెకాయ అంటూనే... అభివద్ధి చేసి నిరూపిస్తున్నారని మేయర్ మేకల కావ్య అన్నారు. కార్పొరేషన్‌లో రూ. 4.79కోట్లతో ప్రధాన రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గురువారం మేయర్ కావ్య హెచ్ఆర్డీసీఎల్ అధికారులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్‌లో ఇప్పటికే రూ. 125కోట్లతో అభివద్ధి పనులు చేశామని, ప్రధాన రహదారి పనులు పూర్తి చేస్తే మంత్రి కేటీఆర్ జవహర్ నగర్ కు మరో రూ. 30కోట్లు మంజూరు చేస్తామన్నారని అన్నారు. నగరంలో పెండింగ్ లో ఉన్న పనులు త్వరలోనే పూర్తికానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు: ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మించుకున్న పేదలందరికీ జీవో 58 ద్వారా పట్టాలు అందజేయడంతో ఏండ్లనాటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారం లభించిందని తెలిపారు. అనంతరం ప్రధాన రహదారి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐర్డీసీఎల్ డీఈఈ కిషోర్ బాబు , కాంట్రాక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌తో రక్షణ , శారీరక ధారుఢ్యం



- కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కిక్ బాక్సింగ్ తో స్వీయ రక్షణ , శారీరక ధారుఢ్యం లభిస్తుందని వెస్ట్ వెంకటా పురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్ అన్నారు. మంచిర్యాల్ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌లో వెస్ట్ వెంకటాపురంకు చెందిన సుబ్రమణ్యం, వినీతల పిల్లలు వి. అశ్రీ నాగసాయి (లైట్ వెయిట్ గోల్డ్), వి మోక్షిత్ సాయి కపీష్ (సిల్వర్) మెడల్స్ సాధించారు. గురువారం వీరిని కార్పొరేటర్ అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఆగస్టులో ఝార్ఖాండ్‌లో జరగబోయే నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలో పాల్గొనబోతున్న వీరు రాణించి రాష్ట్రానికి, మన దేశానికి మంచి పేరు తీసుకుని రావాలని ఆల్ ది బెస్ట్ చెప్పారు. చిన్న నాటి నుంచే చదువుతో పాటు క్రీడలలో రాణించాలని అన్నారు. క్రీడల ద్వారా ఉల్లాసం, శారీరక ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతగానో ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాని పాల్గొన్నారు

నర్సింహ గౌడ్‌ను సత్కరించిన కార్పొరేటర్



నవతెలంగాణ-నాచారం

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఎల్బీనగర్ అధ్యక్షులుగా నర్సింహ గౌడ్ ఎన్నికైన సందర్భంగా ఆయనను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సత్కరించారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నందుకు గాను యూనియన్ అధ్యక్షుల బాధ్యతలను అప్పగించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మున్సిపల్ కార్మికుల సమస్యలపై మరింత బాధ్యతగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి మహేష్, నర్సింగ్ రావు, విజయ్ కుమార్, ఎస్ బాబు ,అనిల్, శివ, బలరాం పాల్గొన్నారు.

స్టామ్ వాటర్ డ్రయినేజీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

- కార్పొరేటర్ జితేంద్ర నాథ్

నవతెలంగాణ- నేరేడ్ మెట్



అల్వాల్ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్ లలో వరద నీటి మళ్ళింపునకు, స్టామ్ వాటర్ డ్రయినేజీ నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ జితేంద్ర నాథ్ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన అల్వాల్ సర్కిల్ అధికారులతో కలిసి జోనల్ కమిషనర్ మమతకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... మచ్చ బొల్లారం, అల్వాల్, వెంకటాపురం డివిజన్ లలోని కచ్చా నాలాలను పునరుద్దరించే క్రమంలో స్టామ్ వాటర్ డ్రయినేజీ నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్టు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ చిన్నారెడ్డి, ఈఈ రాజు,డీఈ మహేష్, బీఆర్ ఎస్ నా యకులు సురేందర్ రెడ్డి, శ్రీ శైలం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

కౌకూర్‌లో వ్యక్తి దారుణహత్య

నవతెలంగాణ-జవహర్ నగర్



ఓ వ్యక్తిని గుర్తుతెలియని దుండగులు దారుణంగా హత్య చేసిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న రాగం నాగేందర్ రావ్‌కు కౌకూర్ లో రెండు ఇండ్లు ఉన్నాయి. నెల్లురుకు చెందిన పొదలకూరు సురేశ్ మే1న నాగేందర్ రావ్ వద్దకు వచ్చి ఇల్లు అద్దెకు ఇవ్వాలని కొరడంతో రూ3 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. పక్కనే ఉన్న జనప్రియలో సురేశ్ పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. అర్ధరాత్రి సమయంలో తన మిత్రులతో కలసి మద్యం సేవించి చుట్టుపక్కల వారిని ఇబ్బంది పెట్టడంతో ఇంటియజమాని ఇల్లు ఖాళీ చేయాలని సురేశ్ కు చెప్పడంతో ఇళ్లు ఖాళి చేశాడు. అడ్వాన్స్ గా ఇచ్చిన రూ. 1500 తిరిగి సురేశ్ కు యజమాని ఇచ్చాడు. గురువారం ఉదయం 3గంటలకు కౌకూర్ హనుమాన్ దేవాలయం సమీపంలో శిధిలవ స్థలో ఉన్న దేవేందర్ రెడ్డి ఇంటివద్ద సురేశ్ మతి చెంది కనిపించాడు. సమాచారం అందుకున్న ఎస్ హెచ్ వో.సీతారామ్ అక్కడకు చేరుకున్నారు. సురేశ్‌ను అతి దారుణంగా టవల్ తో గొంతునులిమి, ముఖంపై రాళ్లతో కొట్టి చంపినట్టు పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మద్యం మత్తులోనే కొట్టిచంపి ఉంటారని నిర్ధారణకు వచ్చారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని సీఐ. సీతారాం తెలిపారు.

హైదరాబాద్‌లో మళ్లీ భారీ వర్షం

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్‌లో మళ్లీ వర్షం దంచికొట్టింది. గురువారం పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమ యమయ్యాయి. బంజరాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి , మణికొండ, మెహిదీపట్నం, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, మూసాపేట, నిజాంపేట, చాంద్రాయణగుట్ట తదితర ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



వార్డు ఆఫీసులు ఏర్పాటుకు సంబంధించి గురువారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో హెల్త్ ఆఫీసర్ స్వప్న రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిలాల్, డీఈ రూప, అసిస్టెంట్ ఇంజనీర్లు అభిషేక్, కీర్తి, రూప, స్రవంతి, లింగరావు, సానిటరి సూపరవైజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



పెద్ద చర్లపల్లి చౌరస్తాలో లేబర్ యూనియన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం, మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ .

నవతెలంగాణ-కాప్రా

ఘనంగా మాజీ చైర్మెన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - చైతన్యపురి

రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త జన్మదిన వేడుకలు హ్యూమన్ రైట్స్ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు



నవ తెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ శాసన మండలి సభ్యుడు బొగ్గారపు దయానంద్ జన్మదిన వేడుకలను గురువారం రెడీ టు సర్వ్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బొగ్గారపు వరుణ్ వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఫౌండర్ పెద్ది శంకర్, యువత కమిటీ అధ్యక్షుడు శివ నేత, కోఆర్డినేటర్ ప్రవీణ్, అఖిల్, సుధీర్, సాత్విక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ భూషణ్ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ - వనస్థలిపురం

ఎల్బీనగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వనస్థలిపురం పనమా చౌరస్తా వద్ద బీజేపీ ఎంపీ బీచ్ భూషణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చరణ్‌రెడ్డి మాట్లాడుతూ భారత జాతీయ ఉమెన్ రెజ్లర్లను జాతీయ రెజ్లార్ అసోసియేషన్ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బీచ్ భూషణ్ లైంగికంగా వేధించడం సిగ్గుచేటన్నారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బీచ్ భూషణ్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలని, అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉమెన్ రెజ్లర్లకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతీయువకులు, యువజన కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తమా దినోత్సవం సందర్భంగా

'అందరికీ ఆస్తమా వైద్యం'



నవతెలంగాణ-హయత్‌నగర్

కామినేని హాస్పిటల్స్ ప్రతి ఏటా మొదటి మంగళవారం నిర్వహించే ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా 'అందరికీ ఆస్తమా వైద్యం' పేరుతో ఉచితంగా చెకప్, అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా నటుడు, రచయిత, దర్శకుడు తనికెళ్ల భరణి, కామినేని హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీఓఓ) డాక్టర్ గాయత్రి కామినేనిలు మాట్లాడారు. ఆస్తమా వ్యాధి దేశంలో 33 మిలియన్ల మంది, ప్రపంచ వ్యాప్తంగా 300 మిలియన్లకుపైగా ప్రజలను ప్రభావితం చేస్తోందన్నారు. ఆస్తమా అనేది జీవితకాల రుగ్మత అని, దీన్ని నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు. ఆస్తమాతో బాధపడుతున్న వారిని ఆదుకోవడానికి కామినేని ఆసుపత్రి చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా ఈ ప్రపంచ ఆస్తమా దినోత్సవం, ఉబ్బసం గురించి అవగాహన పెంచడానికి కామినేని హాస్పిటల్స్ మే 2 నుండి మే 6 వరకు ఉచిత ఆస్తమా స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహిస్తోందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కామినేని ఆస్పత్రి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ రవీంద్రారెడ్డి ఉన్నారు.

కంటి వెలుగును ప్రారంభించిన కార్పొరేటర్ గీత



నవతెలంగాణ - ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని మహిళా భవన్‌లో నూతన కంటి వెలుగు కేంద్రాన్ని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్, మెడికల్ ఆఫీసర్ సౌందర్యలతోకలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళా భవన్ కేంద్రంలో జూన్ 5వ తేదీ వరకు ఈ కంటి వెలుగు సెంటర్ ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ పీహెచ్‌సీ సూపర్‌వైజర్ భోగ ప్రకాష్, సిస్టర్లు ప్రమీల, బీఆర్ఎస్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, మైనారిటీ అధ్యక్షులు అబ్బో బాయ్, రామానుజన్, ఆటో శీను, రవీందర్ గౌడ్, యాదగిరి, పోచయ్య, మహిళా అధ్యక్షురాలు సుభద్ర, డాక్టర్ అనిత, ఆప్తమాలజిస్ట్ గ్రేస్, డీఈఓ పారిజాత, ఏఎన్ఎంలు అండాలు, వసంత, ఆశా వర్కర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

'డా.బీఆర్ అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త'



నవతెలంగాణ- నాగోల్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త అని ఏడీజీ, హెచ్ఓడీ జనార్ధన ప్రసాద్ అన్నారు.జియాలజికల్ సర్వే ఆఫ్ ఆల్ ఇండియా (జీఎస్ఐ), ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఆధర్ల మహేశ్, ప్రాంతీయ కార్యదర్శి మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నాగోల్ డివిజన్లోని బండ్లగూడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీఎస్ఎన్ మూర్తితో కలిసి ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జనార్ధన ప్రసాద్ మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ మహిళలకు హక్కులను కల్పించి వారికి ఎంతో తోడ్పాటును అందించారన్నారు. అనంతరం పీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని కొనియాడారు. అనంతరం దళిత రత్న అవార్డులను అందుకున్న బీఎస్ఐ ఉద్యోగులు మధిర సత్యనారాయణ, జి.శ్రీనివాసులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీడీజీలు సంతోష్ కుమార్ త్రిపాఠి, ఎస్ఎన్ మహా పాత్ర, అంశుమన్ ఆచార్య, జీఎస్ఐ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.





మండుటెండల్లో ప్రయాణికులు



బస్సు షెల్టర్లు లేక బస్ స్టాప్‌కు వచ్చిన ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎండోచ్చినా.. వానోచ్చినా.. బస్‌స్టాప్ వద్ద రోడ్డుపైనే వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఎండ తీవ్రతను తట్టుకోలేక కొందరు ప్రయాణికులు నీరసపడి అల్లాడిపోతున్నారు. దీంతో అక్కడ వేచి ఉండలేక ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. మరి వీరి బాధను పట్టించుకునే నాథుడే లేడా..?

- నాగోల్ పరిధిలో పలుచోట్ల బస్సు షెల్టర్లు లేవు
- ఎండోచ్చినా.. వానోచ్చినా.. రోడ్లపైనే ప్రయాణికులు
- ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తున్న వైనం

నవతెలంగాణ - నాగోల్

నాగోలు డివిజన్‌లోని కొన్ని బస్ స్టాప్ లు మినాయిస్తే చాలా వరకు బస్సు స్టాప్‌లు బస్సు సెంటర్లకు నోచుకోలేకపోయాయి. కొన్ని ప్రాంతాలలో అవసరం లేకున్నా, ప్రయాణికులు నిల్వకపోయినా బస్సు సెల్టర్లను ఏర్పాటు చేశారు. అవి కేవలం వివిధ కంపెనీల ప్రచార బోర్డులకే పరిమిత అయ్యాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నాగోల్ డివిజన్‌లో ప్రధానంగా నాగోలు చౌరస్తా, నాగోల్ నుండి జైపూర్ వెళ్లే మార్గంలో రిలయన్స్ స్టోర్, అంబేద్కర్ చౌరస్తా, నాగోల నుండి బండ్లగూడ వైపు వెళ్లే రహదారులలో పాటు పలు బస్టాపులలో బస్ షెల్టర్లు లేవు. దీంతో బస్సుల కోసం వేచి చూస్తున్న పయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. పరిసర ప్రాంతాల్లో చెట్లు కూడా లేవు. కొంతమంది ప్రయాణికులు చుట్టుపక్కల ఉన్న వ్యాపార సంస్థల దుకాణాలను ఆశ్రయిస్తూ తమ బస్సు వచ్చినప్పుడు వెళ్తున్నారు.

మధ్యాహ్న సమయంలో బస్సులు కూడా అర కొరగా నడుస్తున్నాయి. ఎండ తీవ్రత అధికంగా ఉండడం వల్ల బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎండ తాపం తట్టుకోలేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నరు..

కొంతమంది ప్రయాణికులు బస్సుల కోసం పడిగాపులు కాస్తున్న సమయంలో ఎండ తీవ్రతను తట్టుకోలేకపోతున్నారు. దీంతో డబ్బులు పోయినా పర్వాలేదని ఇతర ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ తమ తమ గమ్యాలకు చేరుకుంటున్నారు. నాగోలు డివిజన్‌లోనే కాదు నగరంలోని ఎన్నో ప్రాంతాలలో బస్సు షెల్టర్లు లేక ఎన్నో అవస్థలు ఎదురవుతున్నాయని ప్రయాణికులు అంటున్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి, సంస్థ అభివద్ధి కోసం తోడ్పడుతున్న ఆర్టీసీ సంస్థ ఎందుకు ప్రయాణికుల కోసం బస్సు సెంటర్ల ఏర్పాట్లపై దష్టి సారించలేకపోతుందని పశ్నలు వ్యక్తమవుతున్నాయి.

చెట్ల మధ్యలో బస్సు సెల్టరు..

బండ్లగూడ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కొన్ని బస్సు సెల్టర్లు చెట్ల మధ్యలో ఉండడంతో వాటిని ప్రయాణికులు ఆశ్రయించలేకపోతున్నారు. రోడ్లపైనే నిలబడి వారు వెళ్లాల్సిన బస్సు వచ్చినప్పుడు ఎక్కి వెళ్ళిపోతున్నారు. చెట్ల మధ్యలో ఉన్న బస్సు సెల్టర్లు పర్యవేక్షణ కరువై అవి కేవలం అడ్వర్టైజ్మెంట్ ప్రకటనలకే పరిమితం అయ్యావనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బస్సు సెంటర్లు లేని బస్టాప్లను గుర్తించాలి. వెంటనే బస్సు సెంటర్లను ఏర్పాటుచేసి ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, మెరుగైన సేవలు అందించాలని పలువురు కోరుతున్నారు.

బండ్లగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ వివరణ..

నాగోల్ ప్రాంతంలో సుమారు 17 బస్ స్టాప్‌లలో షెల్టర్లను ఏర్పాటు చేయాలని గుర్తించాం. దీనిపై జీహెచ్ఎంసీ వారికి ప్రతిపాదనలు కూడా పంపడం జరిగిందని బండ్లగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం రమేష్ చెప్పారు. ప్రతిపాదనలు పంపిన తర్వాత ఈమధ్య కాలంలో కూడా బస్సు షెల్టర్ల ఏర్పాటును త్వరగా చేయాలని కలిసి మాట్లాడడం జరిగిందని ఆయన తెలిపారు. మరోసారి జీహెచ్ఎంసీ అధికారులను కలిసి త్వరలో ఏర్పాటు చేసేందుకు కషి చేస్తానని మేనేజర్ తెలిపారు.



'కాంగ్రెస్ సభను విజయవంతం చేయాలి'

నవతెలంగాణ - వనస్థలిపురం

ఈ నెల 8న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించే కాంగ్రెస్ సభను విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ ఎల్బీనగర్ అధ్యక్షుడు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం స్టేడియంలో జరిగే ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటనలో భాగంగా తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

జీవో 17ను రద్దు చేయాలి

- వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి
- ఎన్‌పీఆర్‌డీ జిల్లా కార్యదర్శి జెర్కోని రాజు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

ఆసరా పెన్షన్ల మంజూరుకు ఆదాయ పరిమితి విధించే జీవో 17ను రద్దు చేయాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా కార్యదర్శి జెర్కోని రాజు డిమాండ్ చేశారు. అబ్దుల్లాపూర్ మెట్ లో గురువారం ఎన్‌పీఆర్‌డీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జెర్కోని రాజుతో పాటు ఉపాధ్యక్షుడు ఏర్పుల జంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో సదరం క్యాంపు నిర్వహించాలన్నారు. ఆసరా పెన్షన్ల మంజూరుకు ఆదాయ పరిమితి నిబంధన విధించే జీవో17ను వెంటనే రద్దు చేసి, వికలాంగుల పెన్షన్ రూ.10 వేలకు పెంచాలన్నారు. స్థలం ఉన్న వికలాంగులకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేయాలన్నారు. తెలంగాణలో సుమారుగా 43.02 లక్షల మంది వికలాంగులు ఉన్నారని తెలిపారు. వికలాంగ కుటుంబాలకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. వైకల్య ధవీకరణ పత్రం కలిగిన వికలాంగులకు బస్సులు, రైళ్లల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేసి, ప్రతి జిల్లా కేంద్రంలో వికలాంగులకు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి, ఉచిత కోచింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 40శాతం వైకల్యం కలిగిన వికలాంగులకు యూడీ ఐడీ కార్డులు పంపిణీ చేసి, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రతి మండలానికి 25 యూనిట్లు కేటాయించాలని కోరారు. అనంతరం అబ్దుల్లాపూర్ మెట్ మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా అంతటి మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గ్యార జంగయ్య, కోశాధికారిగా జంగయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, వీరేశం, నర్సింహా, రాఘవేందర్, పంది యాదయ్య, వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌రెడ్డితో ముఖాముఖి



తను రాజకీయ ఓనమాలు నేర్చుకున్నప్పటి నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని 35ఏండ్లుగా కన్నతల్లి లాంటి పార్టీ వెంట ఉండి, ఎన్నో ఒడిదుడుకులు వచ్చినప్పటికీ అదే పార్టీలోఉంటూ..ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, ప్రస్తుతం రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్‌లో ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్ళపై నవతెలంగాణతో టీ పీసీసీ సభ్యులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి పంచుకున్న ముచ్చట్లు...

నవతెలంగాణ - హయత్‌నగర్

1.నవతెలంగాణ : అప్పటికి, ఇప్పటికి ఎల్బీనగర్ లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎలా ఉంది?.

టీ పీసీసీ సభ్యులు జక్కిడి : అప్పటికి ,ఇప్పటికి, ఎప్పటికీ ఎల్బీనగర్ లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి స్థాయిలో, గ్రౌండ్ లెవల్‌లో కార్యకర్తలు వున్నారు. కాబట్టే కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన ప్రస్తుత ఎమ్మెల్యే పార్టీ మారిన కూడా తర్వాత జరిగిన ఎంపీ ఎన్నికల్లో సైతం ఎల్బీనగర్ నుండి అత్యధిక మెజార్టీ ఇదే నియోజక వర్గం నుండి వచ్చిందంటేనే కాంగ్రెస్ ఎల్బీనగర్ లో ఎలా వుందో అర్థం అవుతుందని స్పష్టం చేశారు.

2.నవతెలంగాణ : మీరు మాత్రమే మీ పార్టీ నుండి స్థానిక ఎమ్మెల్యేను సమస్యలపై ప్రశ్నిస్తూ వుంటారు కారణం?

టీ పీసీసీ సభ్యులు జక్కిడి : 2004లో హుడా చైర్మన్‌గా ఉన్న సమయంలో ఎల్బీనగర్ ప్రస్తుత ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ఎల్బీనగర్‌కు పరిచయం చేసింది నేనే. కాంగ్రెస్ పార్టీ నుండి 3సార్లు పార్టీ టికెట్ ఇస్తే 2సార్లు ఎమ్మెల్యే గా గెలిచినా కూడా ఇప్పటికీ నియోజకవర్గ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం చాలా హాస్యస్పదంగా ఉందని తెలిపారు. ఎస్ఎన్ డీపీలో నాణ్యత కొరవడిందని, పూర్తిగా అవినీతి జరుగుతుందని, క్వాలిటీ కంట్రోల్ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కోరారు.

3.నవతెలంగాణ : ప్రియాంక గాంధీతో నిరుద్యోగుల సభ ఎల్బీనగర్‌లోనే ఎందుకు పెడుతున్నారు?.

టీ పీసీసీ సభ్యులు జక్కిడి : తెలంగాణ కోసం మలి దశ ఉద్యమంలో నల్గొండ జిల్లాకు చెందిన శ్రీకాంతాచారి అమరుడు కావడంతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రత్యేక తెలంగాణ వచ్చిందని, అందుకే ఎల్బీనగర్ పరిధిలో సభను పెడుతున్నామని, అధిక సంఖ్యలో యువత పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

4.నవతెలంగాణ : ప్రస్తుత పరిస్థితుల్లో స్థానిక ఎమ్మెల్యేను ఢీ కొట్టాలంటే ఎలాంటి వ్యూహాలు రచిస్తున్నారు?.

టీ పీసీసీ సభ్యులు జక్కిడి : స్థానిక ఎమ్మెల్యేను ఢీ కొట్టాలంటే ఎలాంటి వ్యూహాలు అవసరం లేదు. ఎందుకంటే ఇప్పటికీ ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ బలంగా ఉంది. మా పార్టీకి అదే బలం, బలగం. మాకు ఓటర్లను కొనేంత స్థాయి లేకున్నా, ప్రజా సమస్యలపై పోరాడే శక్తి సామర్థ్యాలున్నాయి.

5.నవతెలంగాణ : ప్రస్తుతం ఎల్బీనగర్ రూపురేఖలు మారాయి, అది కేవలం స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితోనే సాధ్యం అంటున్నారు. దానికి మీ సమాధానం?

టీ పీసీసీ సభ్యులు జక్కిడి : ఎల్బీనగర్ లో నిర్మించిన ఫ్లై ఓవర్ లు, అండర్ పాస్ లు, మెట్రోలు ప్రస్తుత ఎమ్మెల్యే సహకారంతో కాదు. గతంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉండడం వలన కాంగ్రెస్‌తో సాధ్యం అయిన పనులు. సుధీర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ద్వారా పేరు ప్రఖ్యాతలు వస్తే.. కేసీఆర్ మాత్రం సుధీర్ రెడ్డి జైలుకు వెళ్లకుండా జన్మ నిచ్చారు

6.నవతెలంగాణ : ఇప్పటి వరకూ మీ పార్టీ ఎంపీ ఎల్బీనగర్‌కు ఎన్ని నిధులు తెచ్చారు?.

టీ పీసీసీ సభ్యులు జక్కిడి : ఎల్బీనగర్ కు ఇప్పటి వరకూ అధికార పార్టీ నుండి ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. కేంద్రం నుంచి ఎంపీ నిధులు పూర్తిగా రద్దు అయ్యాయని, ఇప్పటికీ జీహెచ్ఎంసీ నిధులతో ప్రజలు చెల్లించే పన్నులతో ఎల్బీనగర్ కొంత మేర అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు.

7. ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఎవరు ఉన్నారు?

టీ పీసీసీ సభ్యులు జక్కిడి : ప్రస్తుతం ఎల్బీనగర్ లో కాంగ్రెస్ పార్టీ నుండి నేనే ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్నాను. కానీ అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటే తప్పా..రేవంత్ రెడ్డి వస్తే స్వాగతిస్తాం. ఆయన గెలుపు కోసం పూర్తి స్థాయిలో పనిచేస్తాం. ఏఐసీసీ మాత్రం తెలంగాణలో ఉన్న ఎంపీలకు అసెంబ్లీ టికెట్ లు ఇవ్వడం ప్రస్తుతం ఉన్న తరుణంలో కష్టంగా ఉన్నట్లు సమాచారం.